

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,2 డిశంబర్ 2025
8 పేజీలు



### పెన్షన్లు పంపిణీతో ప్రతి నెల ఒకటో తేదీన

# రాష్ట్రంలో పండగ వాతావరణం

### - ఎమ్మెల్యే వనమాడి కొండబాబు

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రతి నెల ఒకటో తేదీ రాష్ట్రంలో పండుగ వాతావరణాన్ని తలపిస్తూ అర్హులైన ప్రతి పౌరుడి ఇంటి వద్దకే పెన్షన్లు చేరే విధంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన కొనసాగిస్తోందని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక 30వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో వర్షాన్ని లెక్కచేయకుండా ఎమ్మెల్యే వనమాడి కొండబాబు స్వయంగా పాల్గొని వృద్ధులు, వితంతువులు, వికలాంగుల ఇళ్లకు వెళ్లి పెన్షన్ మొత్తాన్ని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జికమిషనర్ఎన్.వి.వి. సత్య నారాయణ, అదనపు కమిషనర్ కేటీ. సుధాకర్, హెల్త్ ఆఫీసర్ పృధ్వి



చరణ్ లతో కలిసి అందజేశారు. ఇంటివద్దనే పెన్షన్ అందుకోవడంతో లబ్ధిదారులు భావోద్వేగానికి గురై ఆనందాన్ని

- తరువాయి 2లో..

## నల్లజర్లలో డిసెంబర్ 3న

# రైతన్న మీకోసం కార్యక్రమం

### పాల్గొననున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**నల్లజర్ల,మేజర్‌న్యూస్ :** డిసెంబర్ 3న నల్లజర్లలో నిర్వహించనున్న “రైతన్నమీకోసం” కార్యక్రమంలో రాష్ట్రముఖ్యమంత్రి శ్రీనారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం నల్లజర్లలో ముందస్తు ఏర్పాట్లను స్థానిక శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజుతో కలిసి ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ కీర్తిచేకూరి మాట్లాడుతూ, సీఎం పర్యటన విజయవంతం చెయ్యడంలో అన్ని విభాగాలు సమన్వయం చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను పూర్తిస్థాయి సన్నద్ధతతో నిర్వహించాలన్నారు. సీఎం పర్యటన దృష్ట్యా ప్రోటోకాల్, భద్రత, ప్రజా రవాణా నియంత్రణ,

- తరువాయి 2లో..

# ఫ్లాగ్ డే నిధుల సేకరణలో ప్రజల భాగస్వామ్యం కీలకం



### –కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :**డిసెంబర్ 7వ తేదీ సాయుధ దళాల ఫ్లాగ్ డే సందర్భంగా ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందించాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి వద్దకు కలెక్టర్ స్వయంగా తన విరాళాన్ని అందజేశారు. గత ఏడాది విరాళాల సేకరణలో స్వయం సహాయక సంఘాలమహిళలుచూపిన భాగ స్వామ్యం అభినందనీయం అని, ఈఏడాది కూడా అందరూ మరింత ఉత్సాహంగా ముందుకు వచ్చి విరాళాలు అందించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. సేకరించిన నిధులను అమరవీరుల కుటుంబాలు, వికలాంగులైన సైనికులు, రెండో ప్రపంచ యుద్ధసైనికులు మరియు వితంతువులు, మాజీ సైనికులు మరియు

- తరువాయి 2లో..

# గోదావరి డెల్టాను పూర్తిగా ఆధునికీకరణ చేయాల్సి ఉంది

- రైతులను ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయం
- పుష్కరాలను విజయవంతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుంది - ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** గోదావరి డెల్టాను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొత్తపేటఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ధవళేశ్వరం బ్యారేజీ వద్ద తూర్పు డెల్టాకు రబీ సాగు నీటి విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం గోదావరినదీమతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తూర్పు డెల్టా వాటర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్‌సునీల్‌కుమార్‌ఆధ్వర్యంలో సహచర ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి,

- తరువాయి 2లో..

# అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలి

### – జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు విద్యను బోధించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ సూచించారు. రంపచోడవరం గ్రామంలోని ఎస్‌టి కాలనీ ఎంపీపీ పాఠశాలను అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్

- తరువాయి 2లో..



# సామాజిక పించన్ల భరోసా ఎన్టీఆర్ ఘనతే

### - రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషదేవి





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** పింఛన్లు పంపిణీ ద్వారా సామజిక భరోసాకల్పించినఘనత నందమూరి తారక రామారావుగారిదేఅనిరంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషదేవిఅన్నారు. రంపచోడవరం మండలం రంప పంచాయతీలో సోమవారం ఆమె నియోజకవర్గ ఎస్టీ విభాగం అధ్యక్షులు పండాచెల్లన్న దొర ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌భరోసా పింఛన్లుపంపిణీకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె లబ్ధిదారుల గృహలకు వెళ్లి నేరుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతీ నెలా సక్రమంగా పింఛన్లు అందుతున్నాయా లేదాఅనివారి యోగక్షేమాలు అడుగుతూ ఆప్యాయంగా పలకరించారు. అలాగే సామజికంగా నిరాశ్రయులుగా వున్న వారికి ఆర్థికంగాభరోసాకల్పించాలన్న సంకల్పం తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ దే అన్నారు. ప్రస్తుత పరిస్థితులురీత్యాలబ్ధిదారులకు అందించాల్సిన పించన్లు క్రమక్రమంగా పెంచుతూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్న నేత చంద్రబాబు నాయుడు అని కొనియాడారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేస్తున్న కూటమి సర్కార్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలపాలని సూచించారు. అలాగే ఆయా గ్రామాల్లో నెలకొన్నపలు సమస్యలు త్రాగునీరు,రహదారులు, గృహ నిర్మాణాలు వగైరా విషయాలు ఆమెదృష్టిలో పెట్టగా వెంటనే స్పందించిన ఆమె సంబంధిత శాఖల అధికారులకు చెప్పిపరిష్కారంచేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగాతనదృష్టిలో పెడితే పరిస్కారం చేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమెవెంట క్లస్టర్‌ఇంచార్జి కారం

- తరువాయి 2లో..

# సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ నుంచి రబీ సాగునీటి విడుదల - మూడు జిల్లాలకు లాభం



– మురాలశెట్టి సునీల్ కుమార్

**ధవళేశ్వరం,** రబీ పంటల సాగునీటి సరఫరా కోసం గోదావరి తూర్పు డెల్టా పరిధిలోని కాకినాడ జిల్లా, డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా,తూర్పుగోదావరి జిల్లాలకు సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్, ధవళేశ్వరం నుంచి సాగునీరు విడుదల కార్యక్రమం డిసెంబర్ 1వ తేదీ సోమవారం ఉదయం నిర్వహించడం జరిగింది.గోదావరి తూర్పు డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ, రబీ పంటల సాగుకు అంతరాయం లేకుండా నీటిని విడుదల చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

రైతులకు సమయానుకూలంగా నీటి పంపిణీ జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని తెలిపారు. నేడు తూర్పు డెల్టా కు నీటి విడుదల చెయ్యడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి,బండారు సత్యానంద్ రావు, చీఫ్ ఇంజనీర్ సురేష్ బాబు, ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కే.గోపినాథ్,ఈఈలు, శ్రీనివాస్, రామకృష్ణ, డిఈలు,ఏఈలు, ఇతర సాంకేతిక అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వేర చింతలగూడెంలో సీఎం సభను స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

**గోపాలపురం,మేజర్‌న్యూస్:** రైతన్న మీకోసంకార్యక్రమంలోస్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులుభాగంగా ఈ నెల మూడో తేదీన వేల చింతలగూడెంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు అధికారులంతా సిద్ధంగా ఉండాలని డిఎస్పి దేవకుమార్ ఆర్డిఓ డాక్టర్ రాణి సుస్మిత అన్నారు మండలంలోని వేల చింతల గూడెం గ్రామంలో ఈ నెల మూడో తేదీన జరిగే రైతన్న మీకోసం కార్యక్రమానికి అవసరమైన సభా స్థలాన్ని జిల్లా అధికార యంత్రాంగం సోమవారం పరిశించారు ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్వహించవలసిన బాధ్యతలపై పలు సూచనలు చేశారు కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారిసత్యనారాయణజిల్లా ఉద్యానవనాధికారి ఎన్ మల్లికార్జునరావు ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మాధవరావు,సిఐ నాయక్ తహసిల్దార్ సాయిప్రసాద్ ఎంపీడీవో రాజ్ మనోహర్ వ్యవసాయ అధికారి ఏసుబాబు పంచాయతీ కార్యదర్శి సువర్చల తదితరులు పాల్గొన్నారు

## అర్థమయ్యే రీతిలో విద్యను బోధించాలి

మొదటిపేజి తరువాయి

కుమార్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ సోమవారం పరిశీలించారు. ముందుగా పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నది, ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నది, అదేవిధంగా వివిధ రకాల రిజిస్టర్లు అయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మధ్యాహ్న భోజన పథకం పక్కాగా అమలు చేయాలన్నారు. ఎన్ని కోడి గుడ్లు విద్యార్థులకు ఉడకబెట్టింది, అదేవిధంగా ఎంతమంది విద్యార్థులకు ఆహారం తయారు చేసింది, ఏ కూరలు వండింది జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చదవడం, రాయడం, ఉపాధ్యాయులు విద్యను బోధించాలన్నారు. ఒక్కొక్క క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నది జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎం ఏవిధంగా తయారుచేసింది ఆయన ఆరా తీశారు.

ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో ఏబిసిడిలు, గుణింతాలు, లెక్కలు వ్రాయడం చదవడం నేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు లెసన్ ప్లాన్లు ప్రకారం విద్యార్థులకు ఏ పాఠాలు చెప్పాలో ముందుగా సిద్ధం చేసుకుని పాఠాలు చెప్పాలన్నారు. ఉపాధ్యాయులు స్కూలుకు వచ్చిన పిల్లలకు క్వాలిటీ విద్యను అందిస్తే విద్యార్థులు తర్వాత గుర్తుపెట్టుకుంటారని, ఉపాధ్యాయులు మంచి నాణ్యమైన చదువు విద్యార్థులకు అందించాలన్నారు. టరల్ ప్రోగ్రాం ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా టరల్ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు ఏ దశలో ఉన్నది ఆయన ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ కోటేశ్వరరావు, తహసిల్దార్ పి.బాలాజీ, సర్పంచ్ ఎం.బొజ్జయ్య, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు, ఏ.జయంతి, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, సిడిపిఓ కె.ఉమా, ప్రధానోపాధ్యాయులు పి.మంజుల, ఉపాధ్యాయురాలు డి.వనజ, పంచాయతీ కార్యదర్శి కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## సామజిక పింఛన్లు భరోసా ఎన్టీఆర్ ఘనతే

మొదటిపేజి తరువాయి

సింహాచలం, నాగన్న దొర,సీతపల్లి దేవస్థానం చైర్మన్ కుంజం బాపన్న దొర,సభ్యులు సిద్ధావెంకన్న, సీనియర్ నాయకులు అడబాల బాపిరాజు,మాజీ సర్పంచ్ వై. నిరంజనీదేవి, క్లస్టర్ ఇంచార్జి కొమరం బుచ్చి దొర, సుంకర అబ్బులు రెడ్డి, మండలం పార్టీ అధ్యక్షులు నాగన్న దొర,రమణ,గణపతిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓరాజుబాబు, పలుప్రభుత్వంశాఖల అధికారు లు అధిక సంఖ్యలో కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శివాలయంలో ఎమ్మెల్యే పూజలు ..**రంపచోడవరం మండలం రంప గ్రామంలో శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి 12వ శతాబ్దం నాటి రంప శివాలయంలో శ్రీభ్రమరాంబికాసమేతమల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఫ్లాగ్ డే నిధుల సేకరణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

మొదటిపేజి తరువాయి

వారి ఆధారితుల పునరావాస కార్యక్రమాలకు వినియోగిస్తారని తెలిపారు. స్వయం సహాయక బృందాల మహిళలు ప్రతిసభ్యుడు స్వచ్ఛందంగా రూ.10/- చొప్పున విరాళాలందించి, జెండా దినోత్సవ నిధికి ప్రత్యేకంగా తోడ్పడినవిషయం గర్వకారణమని తెలిపారు. 2024-25 సంవత్సరానికి రూ.12,11,790/- జెండా దినోత్సవ నిధి సేకరణతో తూర్పు గోదావరి జిల్లా రాష్ట్రంలో 3వస్థానంలోనిలిచిందని కలెక్టర్ వెల్లడించారు. జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి పేరిట డిమాండ్ డ్రాఫ్ట్ / చెక్కు ద్వారా విరాళాలుఈక్రింది ఖాతాకు పంపించవచ్చునని జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి ఎాఖ నవాబ్ జాన్ సాహెబ్ తెలియ చేశారు.-ఖాతాదారుని పేరు: జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి బ్యాంక్&బ్రాంచ్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ZPబ్రాంచ్, కాకినాడఖాతా సంఖ్య: 62064060623 ,IFSC కోడ్: SBIN0020974

## వేర చింతలగూడెంలో సీఎం సభను స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు



**గోపాలపురం,మేజర్‌న్యూస్:**రైతన్న మీకోసం కార్యక్రమంలో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు భాగంగా ఈ నెల మూడో తేదీన వేల చింతలగూడెంలో జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటనకు అధికారులంతా సిద్ధంగా ఉండాలని డిఎస్పి దేవకుమార్ ఆర్డిఓ డాక్టర్ రాణి సుస్మిత అన్నారు మండలంలోని వేల చింతల గూడెం గ్రామంలో ఈ నెల మూడో తేదీన జరిగే రైతన్న మీకోసం కార్యక్రమానికి అవసరమైన సభా స్థలాన్ని జిల్లా అధికార యంత్రాంగం సోమవారం పరిశించారుఈసందర్భంగా క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్వహించవలసిన బాధ్యతలపై పలు సూచనలు చేశారు కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణజిల్లా ఉద్యానవనాధికారి ఎన్ మల్లికార్జునరావు ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ మాధవరావు,సిఐ నాయక్ తహసిల్దార్ సాయిప్రసాద్ ఎంపీడీవో రాజ్ మనోహర్ వ్యవసాయ అధికారి ఏసుబాబు పంచాయతీ కార్యదర్శి సువర్చల తదితరులు పాల్గొన్నారు

## నల్లజర్లలో డిసెంబర్ 3న రైతన్న మీకోసం కార్యక్రమం

మొదటిపేజి తరువాయి

హెలిప్యాడ్, స్టాల్స్, రైతుల సమావేశం , ముఖాముఖి ప్రతి అంశంపై క్షేత్రస్థాయిలో సమగ్ర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్, భద్రత, సభా ప్రాంగణం, ప్రజా వేదిక, హెలిప్యాడ్, రవాణా & పార్కింగ్, స్టాల్స్, రైతులతో ముఖాముఖి సమావేశం వంటి అంశాలపై విభాగాల వారీగా ఎస్పీ నరసింహ కిషోర్ తో కలిసి ప్రత్యేక సూచనలు చేయడం జరిగింది.ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను అత్యున్నత ప్రమాణాలతో విజయవంతం చేయటానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగారైతులతో సీఎంముఖాముఖిసమావేశం జరుగనున్నందున, కార్యక్రమం నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉంచాలని పేర్కొన్నారు.ఈ క్రమంలో ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, ఆర్డీవో రాణి సుస్మిత , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, ఇతర జిల్లా అధికారులు ఎన్. మల్లిఖార్జున రావు, నిర్మలా కుమారి, కె. వెంకటేశ్వర రావు, కె. లక్ష్మీ నారాయణ, ఎస్‌బివి రెడ్డి, వి.శాంతామణి, వలి, తాతారావు, బి లక్ష్మీ నారాయణ, బివి గిరి, టీ తిలక్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీతో ప్రతి నెల ఒకటో తేదీన రాష్ట్రంలో పండగ వాతావరణం

మొదటిపేజి తరువాయి

వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి నెలలో ఒకటో తేదీ ప్రజలకు పండుగలా మారిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవంగా, ఎవరి ఇబ్బంది లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు అందించే వ్యవస్థను కూటమి ప్రభుత్వం స్థిరపరచిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉదయం 7 గంటల నుండి 11 గంటలలోపు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ పంపిణీని పూర్తి చేయడం జరుగుతుందని, పెన్షన్ పంపిణీ కార్యక్రమం పట్ల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు బచ్చు శేఖర్, అద్దేపల్లి గంగరాజు, పాబోలు పున్నయ్య, మురళి,పందిలక్ష్మి, చెక్కా రమేష్, వైకుంఠరావు, నాగలక్ష్మి, సుబ్రహ్మణ్యం, వంకాయల కృష్ణ, అపరంజి, నారాయణ, కుమార్, పంది సతీష్ పాల్గొన్నారు.

## గోదావరి డెల్టాను పూర్తిగా ఆధునికీకరణ చేయాల్సి ఉంది

మొదటిపేజి తరువాయి

నల్లమిల్లి రామకృష్ణారెడ్డి లతో కలసి రబీ సాగునీరు విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. సర్ ఆర్థర్ కాటన్ నిర్మించిన ధవళేశ్వరం బ్యారేజీ నిర్వహణ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురై మరమ్మతులకు నోచుకోలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రూ.150 కోట్లు మంజూరు చేయడాన్ని అభినందించారు. కాటన్ మహాశయుడు నిర్మించిన ఈ వ్యవస్థను తిరిగి రక్షించుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రైడర్ సర్వే నిర్వహణకు నిధులు కేటాయించడం జరిగినట్లు పేర్కొన్నారు. సర్వే పూర్తయ్యిన తరువాత గోదావరి డెల్టా పూర్తిగా ఆధునీకరణకు అంచనాలు సిద్ధం చేస్తారని చెప్పారు. లాకులు, స్లూయిజ్లు, యూటీలు, మురుగునీటి పారుదల వ్యవస్థ సహా మొత్తం ప్రాజెక్ట్ ఆధునీకరణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు అలాగే గోదారమ్మ ధవళేశ్వరం నుంచి గౌతమీ, వశిష్టలుగా సముద్రం వైపుకు వెళుతుందని, ఈ పవిత్ర ప్రాంతంలో పుష్కరాల నిర్వహణను భారీ స్థాయిలో విజయవంతం చేయడానికి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. గత ప్రభుత్వంలో పంట అమ్మినా ధాన్యం డబ్బులు రైతులకు అందటం దాదాపు అసాధ్యమైందని, కానీ కూటమి ప్రభుత్వంలో 48 గంటల్లోనే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటే, ఇప్పుడు 4-5 గంటల్లోనే రైతుల ఖాతాలోకి డబ్బులు జమ అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న కృషిని అన్నదాతలు, ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# మహిళ సెక్యూరిటీ గార్డ్‌ను కాళ్లు పట్టుకుని క్షమించమన్న సిఐటియు ధర్మ

**– సంవత్సరం పాటు విధులకు నిలుపుదల**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో మహిళా సెక్యూరిటీ గార్డ్ ఫోన్ల ద్వారా లైంగికంగా వేధించిన సిఐటియు ప్రతినిధి అధ్యక్షుడు ధర్మాను విధులు నుండి తొలగించాలని సోమవారం ఉదయం సెక్యూరిటీ గార్డ్ ఎఫ్ఆర్ఎస్ కార్యాలయం వద్ద బాధిత కుటుంబీకులు, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ & సెక్యూరిటీ గార్డ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన ఆందోళనలు జరిగాయి. మహిళా సెక్యూరిటీ గార్డ్‌కు న్యాయం చేయాలని వారికి మద్దతుగా యూనియన్ గౌరవాధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ పాల్గొన్నారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రిలో పనిచేస్తున్న మహిళా సెక్యూరిటీ గార్డు పై ఫోన్లో ద్వారా లైంగిక వేధింపులకు గురిచేసిన సిఐటియు ధర్మాపై ఆసుపత్రి సూపరింటెంట్ కి, శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్‌కి శనివారం ఫిర్యాదు చేయడం జరిగిందని కాంట్రాక్టర్ వారు ధర్మాను పిలిపించి మాట్లాడతానని, సోమవారం లోపు ఈ సమస్యను తెలుస్తామని బాధితు కుటుంబానికి హామీ ఇవ్వడంతో వెళ్లడం జరిగిందని, సోమవారం ఉదయం బాధిత కుటుంబాలు యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేయగా కాంట్రాక్టర్‌ని పిలిపించడం జరిగిందని ఆయన అన్నారు. మాజీ సర్పంచ్ మరియు సిఐటియు జిల్లా నాయకులు పలివేల వీరబాబు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ విజయ్ కుమార్ సమక్షంలో మహిళా సెక్యూరిటీ గార్డ్‌పై లైంగిక వేధింపులకు గురిచేసిన ధర్మాను తీసుకురావడం జరిగింది. మహిళా సెక్యూరిటీ గార్డ్, భర్త కుటుంబీకులతో సహా పెద్దలు మణికంఠ, శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ కాంట్రాక్టర్ తరపున శ్రీనివాస్, వర్కర్స్ యూనియన్ తరపున ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ ఇరువురు సమక్షంలో ఒప్పందం జరిగిందని ఆయన అన్నారు. ఈ ఒప్పందం అందరి సమక్షంలో ధర్మ తాగిన మైకంలో తప్పుగా బూతులతో ఫోన్‌లో మాట్లాడానని తప్పు ఒప్పుకోవడం జరిగింది ఆయన అన్నారు. అందరి సమక్షంలో తప్పు ఒప్పుకోవడంతో మహిళా మహిళ



సెక్యూరిటీ గార్డ్ కాలును పట్టుకుని క్షమించమని అడగాలని అందరూ చెప్పడంతో కాళ్లు పట్టుకొని క్షమించమని అడిగాడని, చేసిన తప్పుని ఒప్పుకోవడంతో ఒక సంవత్సరం పాటు విధుల నుండి తొలగించేందుకు శ్రీ కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ తరుపున శ్రీనివాస్ అంగీకరించడమైనదని ఆయన అన్నారు.

మహిళల సంఘాల నిర్వహిస్తూ మహిళలపై లైంగిక వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తుల్ని సిఐటియు ప్రోత్సహించడం సిగ్గుచేటుగా ఉందని, సిఐటియు కన్వీనర్ మలకా రమణ, ఈ భాగ్యలక్ష్మి ధర్మ ఏ తప్పు చేయలేదని, తోకల ప్రసాద్ కావాలని సిఐటియుపై బురద జల్లుతున్నారని పత్రిక ప్రకటన ఖండన ఇచ్చారని, సిఐటియు ప్రతినిధులు ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకొని పత్రిక ప్రకటన ఇస్తే బాగుంటుందన్నారు. లైంగిక వేధింపులకు గురిచేస్తున్నవారిని సమర్థించొద్దని, ఇంతకుముందు ఒక మహిళ సెక్యూరిటీ గార్డ్ నీదే విధంగా వేధింపులకు గురి చేశారని, ఈమె రెండో మహిళ అని, ఇలాంటి సంఘటనలు మరొక్క ఏ మహిళా సెక్యూరిటీ గార్డుకు జరిగిన సహించేది లేదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా సెక్యూరిటీ గార్డుకు మద్దతుగా మధు, కాటూరి రాజు, దుర్గా, మీరాభి తదితరులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# రధశాల ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** రామచంద్రపురంలోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత అగస్తేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణంలో స్వామివారి రథశాలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రారంభించారు. తొలుత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు పొందారు. గత కొన్ని సంవత్సరాలనుండి రథం వర్షానికి తడవడం చూసి, రథం రక్షణ ఏర్పాట్లు చేయాలని దాత శ్రీకాకోళ్లపు సూర్యనారాయణ (చిన్ని స్వామి) కు మంత్రి సుభాష్ సూచించారు. వెంటనే రథం పాడవకుండా రథసాల నిర్మించడంపై మంత్రి సుభాష్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రథశాల నిర్మించిన దాతను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెరుకుపల్లి గణేష్ శర్మ, ఆలయ ఈవో సిహెచ్ సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, కంచుమర్తి బాబురావు, సుతాపల్లి వీరబాబు, బద్రి యాదవ్, పలువురు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యప్రభ..

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం నగర పంచాయతీ అయిదో వార్డులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ సోమవారం పాల్గొన్నారు .కూటమి నాయకులు పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సత్యప్రభ లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేపట్టారు. నూతనంగా మంజూరైన పెన్షన్లను ఆయా లబ్ధిదారులకు ఎమ్మెల్యే సత్యప్రభ చేతుల మీదుగా అందించారు. ఇటీవల మృతి చెందిన పసుపులేటి బాబ్జి కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించి, ఆర్థిక భారంతో ఉన్న ఆమెకు 50 కేజీలు బియ్యం అందించి ఆమెకు అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసానిచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వమన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి పని చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి బాబీ,కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి,మసిరపు బుజ్జి,పెంద్ర



శ్రీను,ఎండగుండి నాగబాబు,కోనాల వెంకట రమణ, కూటమి నాయకులు వాగు రాజేష్,జొన్నాడ వీరబాబు,జ్యోతుల పెదబాబు,గట్టెం వెంకట రమణ,రెడ్డి రాజు,రుచి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.. బూరుగుపల్లి శేషారావు

**– తీపర్రులో ఇంటింటికి పెన్షన్ అందించిన శేషారావు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** తీపర్రు గ్రామంలో డిసెంబర్ 1వ తేదీ సోమవారం "పేదల సేవలో– ఎన్టీఆర్ భరోసా పెన్షన్" పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్, మాజీ శాసనసభ్యులు మరియు నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు పాల్గొని అర్హులైన లబ్ధిదారులు ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్లు పంపిణీ చేశారు. అనారోగ్య కారణాలతో మంచంపై ఉండి లేవలేని స్థితిలో ఉన్న వారి వద్దకు స్వయంగా వెళ్లి పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు ఉన్నా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి నెలా 1వ తేదీనే ఠంఛన్‌గా ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేస్తూ పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక పింఛన్లు సకాలంలో అందజేయాలి

**– జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో వివిధ రకాల సామాజిక పింఛన్లు సకాలంలో అందజేయాలని అల్లూరి సీతారామ రాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రంపచోడవరం గ్రామంలోని ఎస్టీ కాలనీలో కోసు కృష్ణకుమారి, తీగల వెంకటేష్‌కు సామాజిక పింఛన్లు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్, సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అర్హులైన పింఛన్ దారులకు జిల్లాలో వివిధ రకాలసామజిక పింఛన్లు లబ్ధిదారుల ఇండ్లకువెళ్లిపంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. పించన్‌దారులు ఎవ్వరికి ఒక్క రూపాయి ఇవ్వవద్దని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ తెలిపారు. వివిధ రకాల పింఛన్లు తీసుకున్న లబ్ధిదారులు మీ మీ కుటుంబాల అవసరాలకు వినియోగించుకోవాలన్నారు.ఎవరైనా లంచాలు అడిగితె తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈకార్యక్రమంలో తహసిల్దార్ పి.బాలాజీ, రంపచోడవరం సర్పంచ్ యం.బొజ్జయ్య, డిఎల్‌డివో కే.కోటేశ్వరరావు, ఎంపీడీవో ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో వై.రాజు, ఏవో జయంతి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కామరాజు, వీఆర్వోలు ఏ.చిన్న రాజు, శివకుమార్, వార్డ్ మెంబర్ ఫణి పాల్గొన్నారు.

# ఫించన్ల పంపిణీ పరిశీలించిన ఎంపిడిఓ




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** మండలంలో ఎన్‌టిఆర్ భరోసా ఫించన్ల పంపిణీ కార్యక్రమం శరవేగంగా కొనసాగుతుందని, ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణ తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని జె.తిమ్మాపురం గ్రామంలో పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలోని పారిశుద్యం నిర్వహణ, త్రాగునీటి సరఫరా పరిశీలించారు. ఈయన వెంట పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో మిరియాల యేసు ప్రసాద్, సిబ్బంది దొరబాబులు ఉన్నారు.


సూర్య
www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# ఘనంగా శ్రీగీతాగోవిందుల పట్టాభిషేక మహోత్సవం



కాకినాడ,మేజర్‌న్యూస్ : గీతా జయంతిని పురస్కరించుకుని గీతావిహార్, గోవింద పరివార్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీగీతాగోవిందుల పట్టాభిషేక మహోత్సవం సనాతనధర్మానికి అద్దం పడుతున్నాయని విశ్వహిందూ పరిషత్ కాకినాడ జిల్లా అధ్యక్షులు రవిశంకర్ పట్నాయక్ పేర్కొన్నారు.కాకినాడ గాంధీనగర్లో గల క్షత్రీయ పరిషత్ గీతావిహార్, గోవిందపరివార్ సంయుక్త ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకుని సామూహిక గీతామంత్ర హవనం, శ్రీగీతాగోవిందుల పట్టాభిషేక మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. గీతావిహార్ వ్యవస్థాపకురాలు గ్రంధి నాగమణి శ్రీహరి దంపతులు పీఠలపై కూర్చోని గీతా మంత్ర హవనం కార్యక్రమాం జరిగింది. కంచిబొట్ల నరసింహమూర్తి వేదమంత్రోచ్ఛరణల నడుమ సామూహిక గీత మంత్ర హవనంలో పాల్గొన్న దంపతులు అంత భగవద్గీతను పారయణ చేస్తుండగా నాగమణి శ్రీహరి దంపతులు హోమగుండంలో ద్రవ్యాలను హవనం చేసారు. అనంతరం కంచిబొట్ల నరసింహమూర్తి గీతా గోవిందుల పట్టాబిషేకం కార్యక్రమాన్ని కనుల పండువగా జరిపించారు. తొలుత శ్రీకృష్ణ భగవానుడి విగ్రహానికి పంచామృతాభిషేకాలు విశేషపూజలు శాస్త్రోక్తంగా జరిపించారు. అదేవిదంగా శ్రీ గీతాగోవిందుల పట్టాబిషేకం మహోత్సవం జరిపించారు. హైదరాబాద్కు చెందిన ప్రముఖ ఆద్యాత్మికవేత్త డా. అనంతలక్ష్మి శ్రీగీతా గోవిందుల పట్టాబిషేకంపై ఆధ్యాత్మిక ప్రసంగం చేసారు. కార్యక్రమంలో పాల్గొన్న అనంతలక్ష్మీ, నరసింహమూర్తి దంపతులను నాగమణి సత్కరించారు. భగవత్ గీతను ప్రచారం చేస్తున్న నాగమణి శ్రీహరి దంపతులను విశ్వహిందూ పరిష్యత్ అధ్యక్షులు రవిశంకర్ పట్నాయక్, అన్నపూర్ణయ్యశర్మ, గీతా విహార్ శిష్య బృందం స్థాలువాలు కప్పి పట్టు వస్త్రాలు సమర్పించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ గీతావిహార్ సనాతనధర్మం కోసం చేస్తున్న కృషిని ప్రశంసించారు. గీతావిహార్ వ్యవస్థాపకురాలు నాగమణి మాట్లాడుతూ శ్రీ గీతాగోవిందుల పట్టాభిషేకం ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సమీర్ శ్రీవిష్ణు, శ్రీమౌనిక, దేశ నలుమూలల నుండి తరలివచ్చిన శిష్య బృందం పాల్గొని భగవత్ గీత పఠనం చేసారు. అనంతరం నగర వీధుల్లో గీతాగోవిందుల శోభాయ యాత్రను నిర్వహించారు.

# ప్రజా శ్రేయస్సు కోసమే కూటమి ప్రభుత్వం

– నులుకుర్తి వెంకటేశ్వరరావు

కాకినాడ/కరప,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అహర్నిశలు ప్రజల కోసమే కష్టపడుతున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోసమే పాటు పడుతుందని టీడీపీ కాకినాడ రూరల్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ నులుకుర్తి వెంకటేశ్వరరావు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి అవ్వా తాతకు ఇంటి దగ్గరకే పింఛను పంపించి పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని ఆయన కొనియాడారు. ఎన్టీఆర్ భరోసా పింఛనుపంపిణీ కార్యక్రమాన్నిపురస్కరించుకుని ఆయనమండలకేంద్రం కరప, పేపకాయలపాలెం గ్రామాల్లో టీడీపీ సీనియర్ నాయకులు దేవు వెంకటేశ్వరరావుతో కలిసి వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, డయాలసిస్ పేషెంట్లకు పింఛన్లను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా నులుకుర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. సమాజంలోని అన్ని విభాగాల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. సమాజంలోని పేద,బలహీన వర్గాల కష్టాలను, వృద్ధులు, బలహీనులు, వితంతువులు, వైకల్యం ఉన్నవారి కష్టాలను తీర్చడానికి, వారికి గౌరవప్రదమైన జీవితాన్ని అందించడానికి ఎన్టీఆర్ భరోసా పింఛను కార్యక్రమం ఒక ప్రధాన సంక్షేమ పథకంగా



నిలిచిందన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించేందుకు, ఆర్థిక పరిస్థితులు సవాలుగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛను ప్రతినెల లబ్ధిదారులకు అందిస్తున్నారని తెలిపారు.ఈకార్యక్రమంలో కోన వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్ పేపకాయల లక్ష్మి, దమ్ము నూకరాజు, యానాల వెంకటలక్ష్మి, సైనవరపు సరోజిని, లకమన బాబురావు, వీరవల్లి మంగాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీలో ఆదిత్య విద్యార్థినులు




కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ & పి.జి కళాశాల విద్యార్థినులు సోమవారం ప్రపంచ ఎయిడ్స్ డే దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీలో స్వచ్ఛందంగా పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు.ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబరు 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహిస్తారు. అవగాహన లోపం, నిర్లక్ష్యం మూలంగా కొందరు వ్యక్తులు ఎయిడ్స్ వల్ల ప్రాణాల మీదకు తెచ్చుకోవడం జరుగుతుంది. 1980వ కాలంలో వచ్చిన ఎయిడ్స్‌కి ఇప్పటికీ మందులేదు కాకపోతే కొన్ని రకాల మందులతో ఈ వ్యాధిని కంట్రోల్ చేయగలుగుతున్నారు అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ పి.ఆర్. గవర్నమెంట్ కాలేజ్ నుంచి బాలాజిచెరువు, కాకినాడ వరకు జిల్లా వైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో తమ కళాశాల విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆమె తెలిపారు. విచ్చలవిడి అలవాట్లు ఇలాంటి దీర్ఘకాలిక వ్యాధుల భారిన పడేస్తుందని, కనీస అవగాహన ప్రతి ఒక్కరికి అవసర మని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా వైద్యశాఖధికారి మాట్లాడుతూ ఈ వ్యాధిని సమూలంగా తరిమికొట్టే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.

అవగాహన లేకపోవడం, అక్రమ సంబంధాలు, గర్భధారణ సమయంలో ధృవీకరణ పరీక్షలు చేసుకోకపోవడం వంటివి దీనికి మూలకారణం అన్నారు. సమాజం తీరుపై భయంతో చాలామంది ఎయిడ్స్ ధృవీకరణ పరీక్షలు చేసుకోకపోవడం, మందులు వాడకపోవడం వలన ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. బాలాజీ చెరువు వద్ద మానవహారం చేసి అవగాహన కల్పించారు. ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఈ రోజున ర్యాలీలు, అవగాహన సదస్సులు, ప్లెడ్జ్ నిర్వహిస్తారు. సమాజంలో మార్పుకు ఒక విద్యార్థి చేయూత ఎంతగానో ఉపయోగపడుతుంది కనుక విద్యార్థులకు అవగాహన అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ పి.సురేఖ దేవి, సెట్రాజ్ సీఈవో కాశీ విశ్వేశ్వరరావు, ఎన్.ఎస్.ఎస్., ఆర్.సి.ఎస్. వాలంటీర్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

– అధికారులకు ఆదేశించిన ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి.సత్యనారాయణ




కాకినాడ, మేజర్‌న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందుతున్న అర్జీలను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు నగర పాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ ఆదేశించారు.ప్రతి సోమవారం శారదమ్మగుడి సమీపంలోని కార్పొరేషన్ కార్యాలయ సమావేశ హాల్లో నిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమం ఈ సోమవారం కూడా యథావిధిగా కొనసాగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఇన్‌చార్జి కమిషనర్ సత్యనారాయణ, అర్జీదారుల నుండి స్వయంగా ఫిర్యాదులు స్వీకరించి విన్నవించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజినీరింగ్ వంటి విభాగాలకు సంబంధించిన సమస్యలపై మొత్తం 20 మంది తమ అర్జీలు ఇంచార్జ్ కమిషనర్‌కు అందజేశారు. అనంతరం ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు పంపిస్తూ, వాటిని ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ "ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన ప్రతి అర్జీకి ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజలు ఇబ్బందులు పడకుండా సత్వర చర్యలు తీసుకోవాలి" అని అధికారులు పేర్కొన్నారు.

అంతకుముందు జరిగిన 'డయల్ యువర్ కమిషనర్' కార్యక్రమంలో 3 మంది పౌరులు ఫోన్ ద్వారా సమస్యలను తెలియజేయగా, వాటిని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఇంచార్జ్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాస్, ఎస్.ఇ. పి.వెంకట్రావు, హెల్త్ ఆఫీసర్ డా. పృథ్వీచరణ్, డీసీపీ కృష్ణారావు, మేనేజర్ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## గీతాజయంతి అంటే భగవద్గీతను పూజించడం కాదు..

పఠించడం, మనిషిగా ఎలా జీవించాలో నేర్చుకోవడం– డా.అద్దాల



కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ సత్య దంత వైద్యశాలలో గీత జయంతి సందర్భంగా డాక్టర్ అద్దాల సత్యనారాయణ తోటి వైద్యులకు, విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను అంద చేశారు. ఈ సందర్భంగా డా అద్దాల మాట్లాడుతూ గీతా జయంతి అనేది సమస్త మానవాళి జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని,. భగవద్గీత ఆవిర్భవించిన రోజును ఈ పండుగగా జరుపుకుంటారని, ప్రతి సంవత్సరం మార్గశిర మాసంలో వచ్చే శుక్ల పక్ష ఏకాదశి రోజున గీతా జయంతిని జరుపుకుంటారని, ఈ ఏకాదశినే మోక్షద ఏకాదశి అని కూడా అంటారని తెలిపారు. ఈ పవిత్రమైన రోజునే, సుమారు 6,000 సంవత్సరాల క్రితం, కురుక్షేత్ర యుద్ధం ప్రారంభమయ్యే ముందు, శ్రీకృష్ణుడు అర్జునుడికి భగవద్గీత ఉపదేశం చేశారని, భగవద్గీత అనేది మహాభారతంలోని భీష్మ పర్వంలో 18 అధ్యాయా లుగా ఉందని, ఇది మనిషి జీవిత తత్వశాస్త్రం, కర్మ, ధర్మం మరియు మోక్షం వంటి విషయాలపై ఉన్నతమైన జ్ఞానాన్ని బోధించే పవిత్ర గ్రంథం అని, ప్రతీ రోజు భగవద్గీత పఠించడం వలన, వినడం వలన జ్ఞానం, ఆనందం, శ్రేయస్సు లభిస్తాయని, జీవితంలోని అన్ని సమస్యలకు పరిష్కారాలు దొరుకుతాయని భక్తులు నమ్ముతారని అన్నారు.గీత అనే రెండక్షరాలలో, "గీ" అనే అక్షరం త్యాగాన్ని బోధిస్తే, "త"అనే అక్షరం తత్వాన్ని అంటే ఆత్మస్వరూపాన్ని ఉపదేశి స్తుందని అన్నారు. గీతాజయంతి అంటే భగవద్గీతను పూజించడం కాదు.. పఠించడం అని, మనిషిగా ఎలా జీవించాలో మనకు భగవద్గీత వల్ల తెలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, భవానీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ఆనందోత్సాహాలతో ప్రజలు



**- సంక్షేమంతో కూటమి పాలనను ఆదరిస్తున్న ప్రజలు.**
**- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో పాటి చలపతిరావు బాచినేని శ్రీకాంత్**

**ఎటపాక,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గ శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అరకు పార్లమెంట్ కార్యదర్శి పాటి చలపతిరావు, ఐటిడిపి అధ్యక్షులు బాచినేని శ్రీకాంత్ పాల్గొని మాట్లాడుతూ ప్రతినెల ఒకటో తారీఖున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పాల్గొంటూ తమ కేడర్‌ను కూడా ప్రతి గ్రామానికి వెళ్లి ప్రజలందరికీ చేరువై పెన్షన్లు పంపిణీ చేస్తున్నారని, ఇలా ఒక నాయకుడు ప్రజల్లో మమేకవటం దేశ చరిత్రలోనే మొదటిసారి అని, అలాగే ప్రతినెల కోటం ప్రభుత్వం ఏర్పడి 17 నెలల కాలంలో ఒకటో తారీఖున వికలాంగులకు 6000, వితంతువులకు 4000 రూపాయలు, కిడ్నీ పేషెంట్లకు పదివేల రూపాయలు, పూర్తిగా మంచం మీద ఉన్న వికలాంగులకు 15 వేలు కలిపి 51 వేల కోట్ల రూపాయలు మన కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇచ్చింది, ఇంతటి పెన్షన్ ఇస్తున్న మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధితోపాటు సంక్షేమంలో కూడా దూసుకుపోతుందని అలాగే మన ఆంధ్రాలో ఇటీవల విశాఖలో జరిగిన పరిశ్రమల సమీట్‌లో పెట్టుబడులు పెట్టడానికి అనేక కంపెనీలు ముందుకు వస్తున్నాయని ఇలా పెట్టుబడులు పెట్టడం వల్ల మన రాష్ట్రం మరొక సింగపూర్‌లా తయారవుతుందని తెలిపినారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగమైన పెన్షన్లు, స్త్రీ శక్తి పథకం, తల్లికి వందనం, రెండు విడతలో అన్నదాత సుఖీభవ, ఉచిత గ్యాస్, మెగా డీఎస్సీ టీచర్ పోస్టులు భర్తీ పథకాలు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకున్న ప్రభుత్వం మన ఎన్డీఏ ప్రభుత్వం అని తెలిపినారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని అన్నారు.

ఇప్పటికైనా వైసీపీ ప్రభుత్వం వారు కళ్లు తెరిచి ప్రభుత్వాన్ని విమర్శించకుండా ఉంటే మంచిదని హితవు పలికినారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ సక్కుబాయి, సర్వేయర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు

**- ఇంచార్జ్ కమిషనర్ హెచ్చరిక**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నగరంలో కాలువల్లో, రోడ్లపై చెత్త వేస్తే ఇకపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కాకినాడ నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ ఎన్.వి.వి. సత్యనారాయణ హెచ్చరించారు. సోమవారం ఉదయం జగన్నాధపురం ప్రాంతంలోని 25వ డివిజన్ పరదేశిమ్మపేట - నాగరాజుపేటలో శానిటేషన్ నిర్వహణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి టీస్టాల్ వద్ద టీగ్లాసులు రోడ్డుపైన పడేయడం గమనించిన ఇంచార్జ్ కమిషనర్ సత్యనారాయణ, టీషాప్ యజమానిని పిలిపించి తక్షణమే గ్లాసులు తొలగించాలని ఆదేశించారు. ఇకముందు కూడా చెత్తను రోడ్డుపై పడేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డివిజన్‌లో ప్రజలను పలకరించిన ఇంచార్జ్ కమిషనర్, పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ చెత్త సేకరణకు వస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పౌరులు పురమిత్ర యాప్‌ను వినియోగించి తమ సమస్యలను తెలియజేయాలని సూచించారు. కాకినాడ నగరాన్ని క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. నగర ప్రజలకు క్లీన్ సిటీపై అవగాహన కల్పించి వారిని స్వచ్ఛ నగరంలో తీర్చి దిద్దడంలో భాగస్వామ్యం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కే.టీ.సుధాకర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వీ చరణ్, వాటర్ వర్క్స్ డీఈ లక్ష్మీనారాయణ, శానిటేషన్ సూపర్వైజర్ రాంబాబు, శానిటేషన్ ఇన్స్పెక్టర్ అప్పారావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్.ఐ.వి.పరీక్ష చేయించుకోండి... సురక్షితంగా ఉండండి..

**- ఎయిడ్స్ ఆంగ్ల అక్షర క్రమంలో విద్యార్థులు వినూత్న ప్రదర్శన**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ హెచ్.ఐ.వి.పరీక్ష చేయించుకుని ఎటువంటి అపోహలు లేక సురక్షితంగా ఉండాలని పిఇటీ రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా మండల పరిధిలోని దేవరపల్లి హైస్కూల్ విద్యార్థులచే విన్నూత ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మన ఆరోగ్యం .. మన చేతిలో ఉందన్నారు. ఆరోగ్యమే మహా భాగమని పేర్కొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినంను "హెచ్.ఐ.వి. పరీక్ష చేయించుకోండి - సమాచారం కలిగి ఉండండి - సురక్షితంగా ఉండండి" అనే నినాదంతో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామని తెలిపారు. హెచ్.ఐ.వి, ఎయిడ్స్ అంటు వ్యాధికాదని వాటికి గురైనవారిపట్ల వివక్ష అవసరం లేదని స్పష్టం చేశారు. వారితో కలసి తినవచ్చు, జీవించవచ్చుని చెప్పారు. ఎయిడ్స్ రహిత సమాజం నెలకొల్పుటకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. హెచ్.ఐ.వి సోకిన వ్యక్తులు వివక్షత గురికాకుండా, ఆత్మస్థైర్యంతో మంచి జీవితం గడుపుటకు హెచ్.ఐ.వి. పాజిటివ్ పీపుల్ నెట్‌వర్క్ సంస్థలు జిల్లాలో పనిచేస్తున్నాయని అభినందించారు. హెచ్.ఐ.వి సోకిన వారికి క్షయ (టి.బి) పరీక్షలు చేయించుటకు హెచ్.ఐ.వి పరీక్ష కేంద్రాలను, ఏ.ఆర్.టి. కేంద్రాలను, క్షయ (టి.బి) పరీక్ష కేంద్రాలతో అనుసంధానం చేయడం జరిగిందని వివరించారు. జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ప్రజలకు ఉచిత హెచ్.ఐ.వి. పరీక్షలు, సూచనలు ఇచ్చేందుకు హెచ్.ఐ.వి కౌన్సిలింగ్ మరియు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ ఐసీటీసీ ద్వారాను పరీక్షలు చేస్తున్నారని వీటన్నిటిని ఉపయోగిచుకొని ఎయిడ్స్ రహిత సమాజం కొరకు పాటు పడాలని వారు కోరారు. విద్యార్థులు ఎయిడ్స్ అను ఆంగ్ల అక్షర ఆకారంలో ఉన్న వినూత్న ప్రదర్శన ఆకట్టుకుంది.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో అవ్వ తాత కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం - బొల్లా పుల్లయ్య



ఎటపాక, మేజర్ న్యూస్ : ప్రతినెల ఒకటో తారీఖున ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీతో ప్రతి గ్రామంలో ఉన్న అవ్వ, తాత కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని ఎటపాక టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గౌరీదేవిపేట గ్రామం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వయో భారమైన వృద్ధులు ఆ కుటుంబానికి భారం కాకూడదనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అవ్వ, తాత, ఒంటరి మహిళలకు ఇంటి పెద్దకొడుకుగా, ఒక అన్నగా అండగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. గౌరీదేవిపేట గ్రామంలో వున్న ప్రతి ఇంటికి వెళ్లి వృద్ధులు, వితంతు, వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, ఉప సర్పంచ్ మడకం నరసింహా రావు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు అమరవరపు రాము, టీడీపీ నాయకులు కాటిబోయిన నాగయ్య, కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన పథకానికి విరాళాలు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్య అన్నదాన పథకానికి సోమవారం విజయవాడకు చెందిన లీలాపల్లి వెంకట నాగదుర్గ మణి, వారి కుటుంబ సభ్యులు రూ.1,01,116లు; ఏలూరుకు చెందిన లంకలపల్లి వెంకటేశ్వరరావు, భూలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు రూ.25,116లు విరాళంగా సమర్పించారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ ముదునూరి వెంకటరాజు,డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

## ఆక్రమణల తొలగింపుకు శ్రీకారం చుట్టిన అధికారులు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం రేవు పరిసర ప్రాంతాల్లో కాలు రేవు ఇరువుపక్కల ఉన్న ఆక్రమణల తొలగింపు పనులకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా సోమవారం తాసిల్దార్ టి.ఆర్.రాజేశ్వరరావు నేతృత్వంలో జెసిబి ని తీసుకొచ్చి ఆక్రమణ తొలగింపు ప్రారంభించారు. జనవరిలో సంక్రాంతి సంబరాలు జరగనున్న దృష్ట్యా అధికారి యంతాంగం తగు ఏర్పాట్లు చేస్తుంది. ఇందులో భాగంగా ఇబ్బందికరంగా ఉన్న ఆక్రమణలు తొలగించడానికి అధికారులు చర్యలు చేపట్టారు. సోమవారం మార్కింగ్ ఇచ్చి పనులు ప్రారంభించారు. ఇటీవల అధికారులు ఇచ్చిన సూచనలు కూడా ఆక్రమణదారులు పట్టించుకోలేదు. దుకాణాలు పరిసరాల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకుని శుభ్రంగా ఉంచాలని సూచించడం కూడా జరిగింది. అయినా వ్యాపారులు అవి ఏమీ పట్టించుకోకుండా తమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. గత సంవత్సరం సంక్రాంతి సంబరాలు సమయంలో చాలా ఇబ్బందులు ఎదురయ్యాయి. వాహనాలు రాకపోకలు నిలిచిపోయి ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అలాంటి సమస్యలు రాకుండా ఉండేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

# ఎయిడ్స్‌పై ప్రతిఒక్కరికి అవగాహన ముఖ్యం

– జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీలో హెచ్ ఐ వి ఎయిడ్స్ ను నిర్మూలించే బాధ్యత మనందరిపై ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ హెచ్ ఐ వి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలించే విధంగా అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎయిడ్స్ వ్యాధి వలన గతంలో చాలామంది చనిపోవడం జరిగిందన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులతో పక్కన కూర్చున్నా, వారితో భోజనం చేసినా వ్యాధి సంక్రమించదన్నారు. ఎయిడ్స్ వ్యాధిగ్రసు లకు ఇంజక్షన్ చేసి మరొకరికి ఇంజక్షన్ చేసినా, అదేవిధంగా కటింగ్ షాపులలో వ్యాధిగ్రస్తులకు సేవింగ్ చేసిన బ్లేడ్లు వాడిన ఎయిడ్స్ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి వ్యక్తి అవగాహనతో ఉండి మీ దగ్గరలో ఉన్న ఇతరులకు ఎయిడ్స్ పై జాగ్రత్తలు తీసుకునే విధంగా తెలియజేయాలన్నారు. హెచ్ఐవి తో జీవిస్తున్న వారి పట్ల ఎట్టి పరిస్థితుల్లో వివక్ష చూపకుండా సేవలందించాలన్నారు. ఏ.ఆర్.టి. మందు లు వాడుతున్న వారిని ప్రోత్సహించి మనో ధైర్యం కలిగించాలన్నారు. ప్రాణాంతకమైన మహమ్మారి వ్యాధులను అంతం చేయుటకు మనమందరం కృషి చేయాలన్నారు. ముందుగా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలించే విధంగా ఎయిడ్స్ నివారణ కొరకు అవగాహన కల్పిస్తామని, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులతో అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సరిత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్ రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ ఎయిడ్స్ నిర్మూలనకు సంబంధించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించి స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, ఎయిడ్స్ కంట్రోలర్ అధికారి ప్రసన్న కుమార్, డిఎల్డిఓ కే.కోటేశ్వరరావు, పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ.శ్రీనివాసరావు, తహసిల్దార్ పి.బాలాజీ, వైద్య అధికారులు వినోద్, శ్వేత, ఏఎంఓ భాస్కరరావు, సహాయక గిరిజన సంక్షేమ శాఖ అధికారి గుడ్ల తులసీదాస్, డిప్యూటీ ఎంపీడిఓ వై.రాజు, వైద్యశాఖ అధికారులు, బి.మార్గదర్శి, లవకుశ, ప్రసాద్, జ్యోతి రాజు, నీరజ, డిఈలు రమేష్, జయంతి పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌కు 388 అర్జీలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది.

ఈ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఎన్.శ్రీధర్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ జి.రత్నమణి, సీపీవో పీ. త్రినాథ్, డీపీవో వి.రవికుమార్ తదితర అధికారుల కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను, దరఖాస్తులను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని డీఆర్వో వెంకటరావు..అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, అన్నదాత సుఖీభవ పథకం వంటి అంశాలపై మొత్తం 388 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా డీఆర్వో వెంకటరావు మాట్లాడుతూ.. ప్రజలు తమ సమస్యల పరిష్కరం కోరుతూ అందించిన అర్జీల ను సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టితో పరిశీలించి నిర్ణిత సమయంలో పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రధానంగా అర్జీదార్లు తమ యొక్క అర్జీల స్థితిని తెలుసుకో వాడానికి 1100 నెంబరుకి నేరుగా ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమానికి హాజరు కాలేని అర్జిదారులు, తమ యొక్క అర్జీలను మీకోసం.ఎపి.జివోవి.ఇన్ వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని డీఆర్వో వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవుని దేవస్థానానికి పెంకుటిల్లు బహూకరణ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంకు లింగంపల్లి వెంకట సూర్య సత్యనారాయణ అన్నవరం దేవస్థానంనకు విరాళముగా 98.51 చ.గ. సుమారు రెండు సెంట్స్ గల పెంకుటిల్లును విరాళముగా దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వారికి అందజేశారు. గవర్నమెంట్ వాల్యూ రూ.3,82,000లు, ప్రస్తుత మార్కెట్ వాల్యూ సుమారు రూ.40,00,000లు ఉన్నట్లు తెలియచేశారు. దాతను దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావు అభినందించారు.

# ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించిన సత్యదేవా కళాశాల విద్యార్థులు



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ సత్యదేవా జూనియర్ కళాశాల విద్యార్థులు డిసెంబరు ఒకటో తారీకు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఈరోజు కళాశాల విద్యార్థులు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ప్రిన్సిపాల్ ఘంటసాల వెంకట్ మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం బలపడుతుందని భారత దేశంలో ఎయిడ్స్ బారిన పడి అమాయకమైన యువత బలి అవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అయిన శ్రీమతి మాణిక్యాంబ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎయిడ్స్ గురించి వాలంటీర్ గా మారి ప్రతి ఊర్లోను ఎయిడ్స్ పట్ల అవగాహన ప్రజల్లో కలుగజేయాలని సూచించారు. సైన్స్ లెక్చరర్ మణి విద్యార్థులకు ఎయిడ్స్ వైరస్ ఎలా సోకుతుందో, జాగ్రత్తలు తీసుకుంటే ఎలా వ్యాప్తి చెందదో వివరించి చెప్పారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే అన్నవరం ప్రధాన రహదారిలో భారీ ర్యాలీని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది అరుణ కుమారి, సూరిబాబు, రాజ్యలక్ష్మి, హేమ, ప్రసాద్, సత్యనారాయణ, శ్రీనివాస్, సతీష్ పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,000లు విరాళం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం వాస్తవ్యులు కె.శ్రీనివాస్ రూ.1,00, 000లు విరాళం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వీర్ల సుబ్బారావుకి అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 2వ తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

# జెఎన్టీయుకెలో ఫ్యాకల్టీ అండ్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం స్కూల్ ఆఫ్ ఫార్మాసూటికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీస్, ఐఎస్‌టి, జెఎన్‌టియుకె లో ఆద్వర్యంలో "ఇన్నోవేటివ్ పెడగోగి, ఇంటర్‌డిసిప్లినరీ రీసెర్చ్ అండ్ రిసోర్స్‌ఫుల్–ప్రాక్టీసెస్ ఫ్యాకల్టీ అండ్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్" ప్రారంభించబడినది. ఈ కార్యక్రమం డిశంబరు 4వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొ. సి.ఎస్.ఆర్.కే. ప్రసాద్, వైస్ చాన్సలర్, జేఎన్టీయూకే, ప్రొ. పి.సుబ్బారావు, రెక్టర్, ప్రొ. డి.కోటేశ్వరరావు, ఓఎస్‌డీ, ప్రొ. బి.టి.కృష్ణ, డైరెక్టర్, ఐఎస్టీ, ప్రొ. బి.భవాని, హెచ్.ఓ.డి., స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ, ప్రొ. ఎం.ఎన్.వి.రవి కుమార్, డిస్టింగ్విష్డ్ యూనివర్సిటీ రీసెర్చ్ ప్రొఫెసర్, అసిస్టెంట్ వైస్–ప్రెసిడెంట్ ఫర్ ఇంటర్‌డిసిప్లినరీ రీసెర్చ్, ది యూనివర్సిటీ ఆఫ్ అలబామా, యు.ఎస్.ఏ., డా.బిజయ్ కుమార్ సాహు, సీనియర్ రీజినల్ మేనేజర్ &హెడ్, అవుట్‌రీసెర్చ్‌ఆఫీస్, నేషనల్ రీసెర్చ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఆర్‌డీసీ) విచ్చేసారు. ఈ కార్యక్రమం దీప ప్రజ్వలన, ప్రార్థనా గీతం, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలతో మొదలైంది. ఈ కార్యక్రమంలో భాగంగా వైస్ చాన్సలర్ ప్రొ. సి.ఎస్.ఆర్.కే. ప్రసాద్ మాట్లాడుతూ అధ్యాపకులు మరియు విధ్యార్థుల కోసం వివిధ రంగాలకు సంబంధించన అంశాలపై మాట్లాడుతూ వివిధ పరిశోధన శాస్త్ర సంబంధిత, అంతర్ విభాగ సంబందిత రంగాల ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం డా. బిజయ్ కుమార్ సాహు ఆన్‌లైన్ ద్వారా మాట్లాడుతూ ఉన్నత విద్యా సంసలలో సాంకేతికి ఆవిష్కరణ మరియు సాంకేతిక బదిలీ ద్వారా వ్యవస్థాపక వృద్ధి, ఎదీ వ్యాక్సిన్ ఆవిస్కరణ కోసం ఆయన పాల్పడిన కృషి గురించి, దీర్ఘకాలిక ఆరోగ్య ఆర్థిక వ్యవస్థ గురించి మరియు మేధసంపత్తి హక్కులు, విద్యా సంస్థలు మరియు పరిశ్రమల మధ్య వారధి గురించి వివరించారు. అనంతరం ప్రొ.ఎం.ఎన్. వి.రవి కుమార్ మాట్లాడుతూ ఔషధ పంపిణీ వ్యవస్థలు పరిశోధనపై, ఔషధ అభివృద్ధి మరియు ఔషద గుణములు గురించి వాటి యొక్క చెడు ప్రభావాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. డిప్యూటి ఎంపిడిఓగా శ్రీహరి



**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం మండల పరిష త్ కార్యాలయంలో సోమవారం జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. డిప్యూటి ఎంపిడిఓ వై.శ్రీహరి బాధ్యతలు స్వీకరించారు. దీనికి ముందుగా ఎంపిడిఓ కె.వి.సూర్యనారాయణను డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా వై.శ్రీహరి కలుసుకున్నారు. అనంతరం కార్యాలయఏఓ సత్యనారాయణ మూర్తి, పంచాయతీ సెక్రట రీలు, సిబ్బంది మహేష్, రాజు, శ్రీదేవి, సుధాకర్, పలువురు సిబ్బంది,శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందించినవారిలో ఉన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ తేజేశ్వరరావుకు ఉత్తమ ఆర్.ఆర్.సి నిర్వహణ అవార్డు

**– అభినందించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టీ తేజేశ్వరరావు ఉత్తమ రెడ్ రిబ్బన్ క్లబ్ నిర్వాహక అవార్డు అందుకున్నట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం, విధాన గౌతమి హాల్‌లో జరిగింది. ఎయిడ్స్ నిర్మూలన పట్ల సామాజిక బాధ్యత వహించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్న , ఉత్తమ సేవలను అందిస్తున్న పలువురుని అవార్డులతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ గౌరవనీయులు మనీషా ఐఏఎస్ చేతుల మీదుగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టీ తేజేశ్వరరావు ఉత్తమ ఆర్ఆర్సి నిర్వాహక అవార్డును అందుకున్నారు. హెచ్ఐవి ఎయిడ్స్ పై పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాలలో పలు అవగాహన కార్యక్రమాల ను ఫ్లాష్ మాబులను నిర్వహిస్తూ ఎయిడ్స్ నియంత్రణలో భాగస్వామ్యం గా ఉండడం వలన ఈ అవార్డు అందించామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తేజేశ్వరరావును అభినందించి మాట్లాడుతూ సామాజిక, ఆరోగ్య సమస్యలపై అనేక అవగాహన,ఎన్ఎస్ఎస్ విభాగాల ద్వారా తరచుగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తుంటామని అన్నారు. సేవా కార్యక్రమాల్లో ఆదిత్య విద్యా సంస్థలు ఎప్పుడూ ముందుంటాయని తెలిపారు. తేజేశ్వరరావు మాట్లాడుతూ ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపిక చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జె నరసింహ నాయక్‌కు, కాకినాడ చేంజెస్ ఎన్జీవో భవాని గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత తేజేశ్వరరావును ఆదిత్య విశ్వవిద్యాలయ చాన్సర్, ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి డైరెక్టర్ డాక్టర్ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ సత్యనారా యణ మరియు అధ్యాపకులు అభినందించారు.

# ఎయిడ్స్ రహిత సమాజం మనందరి లక్ష్యం

**– అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ప్రపంచం ఎయిడ్స్ దినోత్సవాన్ని జరిపినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తమవుతూ, చీకటిలో చిరుసాహసం చేసే వారి పట్ల శాపమవుతూ, యువకుల భవిష్యత్తును నీరుగారుస్తున్న వ్యాధి ఎయిడ్స్. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమం ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో జరిగింది. ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, ఎయిడ్స్ రహిత సమాజం మనందరి బాధ్యత అని డాక్టర్ నాయుడు ప్రసంగించారు. అనంతరం కాకినాడ పి. ఆర్. ప్రభుత్వ కళాశాల నుండి బాలాజీ చెరువు వరకూ సాగిన ర్యాలీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు. "ఎయిడ్స్ అంతం– అదే మన పంతం" "ఎయిడ్స్ మహామ్మారికి దూరంగా ఉండ మని"నినాదాలు చేస్తూ విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించారు. తదుపరి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ర్యాలీ చేసి మానవహారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మంత్రి దుర్గేష్ ఆదేశాలతో తెదేపా, బిజెపి నాయకులతో కలిసి పెన్షన్ పంపిణీలో పాల్గొన్న జనసైనికులు



**పెరవలి, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 1వ తేదీ సోమవారం 2వ తేదీ మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ముంబైలో జరిగే 12వ సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్-2025 కార్యక్రమంలో పాల్గొనేందుకు ముంబై వెళ్ళినందుకు గాను మంత్రి గారి ఆదేశాల మేరకు డిసెంబర్ 1 వతేదీ సోమవారం నాడు నిడదవోలు నియోజకవర్గంలో పెరవలి మండలంలో ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో జనసేన నాయకులు కార్యకర్తలు తెదేపా, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలతో కలిసి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ పంపిణీ చేశారు. మండల కేంద్రమైన పెరవలి లో జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పెప్పర్ రవికుమార్ నేతృత్వంలో తెదేపా బిజెపి నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికి పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పిప్పర రవి కుమార్ మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గార్ల నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమం పథకాలు అందిస్తుందని అన్నారు. పర్యాటక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి నిడదవోలు శాసన సభ్యులు కందుల దుర్గేష్ ఆదేశాల మేరకు మండలం లోని 18 గ్రామాలలో స్థానిక ప్రజా ప్రతినిధులు,జనసేన,టీడీపీ, బీజేపీనాయకులు అధికారులు పింఛన్లను వారి ఇళ్లకు ఉదయాన్నే వెళ్లి అందచేయటం జరిగింది అన్నారు.

మంత్రి కందుల దుర్గేష్ నాయకత్వంలో నిడదవోలు నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్లడంతో పాటు, పేద ప్రజలకు సంక్షేమం పథకాలు అందించటం జరుగుతుందనీ అన్నారు. గత ప్రభుత్వంలో పర్యాటక శాఖ మంత్రి అంటే సమయం సందర్భం లేకుండా ప్రతిపక్షంపై జుగుప్సకరంగా విమర్శలు చేసి, పర్యాటకశాఖ ను పట్టించుకునే వారు కాదని మాజీ మంత్రి రోజానీ విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత నిడదవోలు శాసనసభ్యులు కందుల దుర్గేష్ పర్యాటక, సినిమాటోగ్రఫీ మరియు సాంస్కృతిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పూర్తి సమయం పర్యాటక రంగం అభివృద్ధికి అనేక ప్రణాళికలు రూపొందించి వివిధ దేశాలు, వివిధ రాష్ట్రాల నుండి పెట్టుబడిదారులను ఆహ్వానించి ఆంధ్రప్రదేశ్‌ను పర్యాటక రంగంలో దూసుకెళ్లేలా చేస్తున్నారని అన్నారు.

# హెచ్ఐవి / ఎయిడ్స్ పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**– ఆర్డీఓ శ్రీరమణి– అనంతరం ర్యాలీ, ప్రతిజ్ఞ**





**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా హెచ్ఐవి / ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని వైజ్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ కె.శ్రీరమణి పాల్గొని ర్యాలీని ప్రారంభించి మాట్లాడుతూ హెచ్ఐవి / ఎయిడ్స్ పట్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఆమె తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. దీనిలో భాగంగా పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు డా.ఉమ మహేశ్వరి ఆధ్వర్యంల జవహర్ నవోదయ విద్యాలయకు చెందిన విద్యార్థులు మరియు ఎన్‌సిసి క్యాడెట్స్ సమాజ సేవ అనేది దృక్పదంతో సమాజంలో ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో కమ్యూనిటి హెల్త్ సెంటర్ నుండి కొత్తపేట గుర్రాల సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.రాజ్‌కుమార్, డా.ఎ.శ్రీనివాస్, డా.గోపి, డా.అనూషరాయ్, హెడ్ నర్స్ రమాదేవి, జవహర్ నవోదయ విద్యాలయ ఎన్‌సిసి ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎస్.సూర్యనారాయణ, ప్రిన్సిపల్ డి.సీతాలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది, మానవ హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు నూతలపాటి అప్పలకొండ, హాస్పటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ వంగలపూడి సతీష్, రెహమాన్, న్యాయవాది మడికి రాంబాబు, బి.ఎస్.ఎన్.మూర్తి, ఐసిటిసి కౌన్సిలర్ బి.శ్రీనివాసరావు, ఎల్‌టి ఓ.శ్రీనుబాబు, స్టాఫ్ నర్సులు సౌగంధి, ఎస్.ఎస్.కె. స్టాఫ్‌తో పాటు వైజ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఎఎన్ఎంగా బిక్కిన మంగాదేవి

**– డిప్యూటి కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటో అందజేత**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రపంచ హెచ్ఐవి / ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను పెద్దాపురం వైజ్ ఎఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న బిక్కిన మంగాదేవికి ఉత్తమ ఎఎన్ఎంగా కాకినాడ జిల్లా డిప్యూటి కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటో అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎం & హెచ్ఓ నరసింహ నాయక్, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు. అనంతరం మంగాదేవిని పలువురు అభినందించినవారిలో ఉన్నారు.

## కట్టమూరులో త్రాగు నీటి నాణ్యతను పరిశీలించిన అధికారులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామంలో ఇటీవల త్రాగునీరు సరఫరాలో బురదనీరు వస్తున్నది అని గ్రామస్థులు ఫిర్యాదుతో ఎంపి డిఓ కె.వి.సూర్య నారాయణ సూచనల మేరకు డిప్యూటి ఎంపిడిఓ డి.శేఖరరెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్. డి.ఇ. ఎం.ఎస్.స్వామి, జెఇలు సోమవారం నీటి నాణ్యతను పరిశీలించడం జరిగింది. దీనిలో భాగంగా గ్రామంలోని వాటర్ ట్యాంక్‌లను, పైపులైన్‌లను క్లీన్ చేయించి, నీటి నాణ్యతను పరిశీలించడం జరిగింది. గ్రామంలో ఇంటింటికి వెళ్ళి త్రాగునీటిని ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులు, పంచాయతీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిప్యూటి ఎంపిడిఓ శేఖరరెడ్డి, డిఇ స్వామిలు తెలుపుతూ ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులు, పంచాయతీ సెక్రటరీ ప్రజలకు అందుబాటులో ఉండడం జరుగుతుందని, ప్రజలకు త్రాగునీటిపై ఏ విధమైన సమస్యలు వచ్చినా వెంటనే అధికారులకు తెలియజేయాలని గ్రామ ప్రజలకు సూచించారు. వారి వెంట పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది, ఆర్‌డబ్ల్యుఎస్ జెఇ అప్పలరాజు, తదితరులు ఉన్నారు.

# ఆశ..నిరాశ

**- పింఛన్ లబ్ధిదారుల్లో ఆందోళన**
**- అధికారుల అజిమయిషికి పింఛన్‌దారులు గగ్గోలు**
**- ఎన్టీఆర్ భరోసా లబ్ధిదారులకు చెల్లించి పన్ను రూపంలో లాక్కునేందుకు అధికారులు ప్రయత్నాలు**
**- లబోదిబో మంటున్న ఎన్టీఆర్ భరోసా లబ్దిదారులు**
**- ఎన్టీఆర్ భరోసా సొమ్ము ఇంటి పన్నుగా మారిస్తే అధికారులకు చర్యలు తప్పవు**
**- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధికారులకు హెచ్చరిక**

**గండేపల్లి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమం అధికారుల పుణ్యమా అని నీరు కారే పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకుఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ ద్వారా కుటుంబానికి భారం కాకూడదనే లక్ష్యంతో వికలాంగులకు వితంతువులకు వృద్ధులకు కేటగిరీల వారీగా నాలుగు వేల నుంచి 15 వేల రూపాయల వరకు పింఛన్ల పంపిణీ చేస్తున్నారు. అయితే అదికాస్త పింఛన్ లబ్ధిదారులకు శాపంగానూ అధికారులకు వరం గాను మారుతున్న పరిస్థితి నెలకొంది. ప్రతినెలా 20వ తారీకు దాటిన దగ్గర నుండి పింఛన్ లబ్ధిదారుడు ఒకటో తేదీ కోసం ఎదురు చూస్తుండడం తెలిసిన విషయం . కానీ అది కాస్త అధికారుల పుణ్యమా అంటూ ఒకటో తేదీ వచ్చిందంటే పింఛన్ లబ్ధిదారుల కలలో ఆనందంతోనే ఆందోళన కూడా కనబడుతుంది. అదికాస్త గ్రామ స్థాయి అధికారుల నిర్వాకం అని చెప్పక తప్పదు. ఉన్నత అధికారులు ఆదేశాలు ప్రకారం ఇంటి పన్ను, కుళాయిపును ఎవరిది గతిన వసూలు చేయాలి అని చెప్పినా ఉపయోగం కాని రావడం లేదు. పన్నులులలో గ్రామ స్థాయి అధికారుల అలసత్వం కళ్ళకు కట్టినట్టు కనబడుతున్నాయి. ప్రతి ఆర్థిక సంవత్సరంలో ఇంటి పనులు వసూలు చేయవలసిన గ్రామ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ నాలుగైదు సంవత్సరాలకు ఒకసారి వసూళ్లు చేయడంపై పన్ను చెల్లింపుదారులు ఒకేసారి ఎక్కువ మొత్తంలో పన్ను చెల్లించలేక ఆందోళన చెందుతున్నారు. ఏ సంవత్సరంనకు ఆ సంవత్సరం పన్నులు వసూలు చేస్తే పన్ను చెల్లించేదారుడు సులువుగా చెల్లిస్తాడని వాళ్ళు తెలుపుతున్నారు. దీన్ని అలుసుగా తీసుకుని గ్రామస్థాయి అధికారులు ఒకటో తేదీ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పింఛన్ చెల్లించి పన్ను రూపంలో లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపణలు వినబడుతున్నాయి. ఒకటో తేదీ సోమవారం జగ్గంపేట నియోజకవర్గంలో పలుచోట్ల గ్రామాలలో పింఛన్ పంపిణీదారులు లబ్ధిదారులకు పింఛన్ సొమ్ములు అందిస్తూనే పన్ను వసూళ్లపై శ్రద్ధ చూపించడం గమనార్హం. దీనిపై ఆయా పింఛన్దారులను ఫోన్లో వివరణ కోరగా బలవంతం ఏమీ లేదని పన్ను చెల్లింపు చేస్తే మంచిదని చెబుతున్నావని అనడం గమనార్హం. దీనిపై స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను వివరణ కోరగా ప్రభుత్వం అర్హులైన పింఛన్ లబ్ధిదారులకు అండగా నిలిచేందుకే పింఛన్ పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. పింఛన్ సొమ్మును పని రూపంలో వసూలు చేసేందుకు అధికారులు ప్రయత్నించినట్లు తమ దృష్టికి రాలేదని అటువంటి ఏమైనా ఉంటే తన దృష్టికి వస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేయించడం జరుగుతుంది అన్నారు.

## యువత నైపుణ్యాభివృద్ధికి నిట్‌తో ఇన్నోవేషన్ హబ్ కీలక ఒప్పందం

**- జేసి వై.మేఘాస్వరూప్**
**- యువతకు నైపుణ్యాభివృద్ధికి దారితీసే ఒక మంచి ముందడుగు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్-రాజమహేంద్రవరం, నోడల్ అధికారి జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ ఆధ్వర్యంలో, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్), తాడేపల్లిగూడెం సంస్థతో సాంకేతిక సహకార మరియు పరిజ్ఞానం కోసం ఒక ముఖ్యమైన ఒప్పందం కుదిరింది అని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సమన్వయకర్త, పరిశ్రమల అభివృద్ధి ప్రోత్సాహక అధికారి టి.వి. సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా జిల్లాలోని యువతకు, ముఖ్యంగా నూతన స్టార్టప్‌లకు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్గదర్శకత మరియు మెంటార్‌షిప్ అందించే అవకాశం లభించనుంది. నిట్ నిపుణుల సహకారం ద్వారా నైపుణ్యాభివృద్ధి బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇవి జిల్లాలో ఇన్నోవేషన్ "ఇకో - సిస్టమ్"ను



మరింతగా ప్రోత్సహించే విశేషమైన ముందడుగు అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) డైరెక్టర్ ఎన్ వి రమణ రావు, డీన్ ప్రొఫెసర్ జి.రవికిరణ్ శాస్త్రి, వారి బృందం పాల్గొన్నారు.

## విద్యారంగం అభివృద్ధికి పెద్దపీట

**- రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** స్థానిక సాటిలైట్ సిటీ లోని ఉన్నత పాఠశాలలో సోమవారం నూతనంగా నిర్మాణం చేసిన ఆరు తరగతి గదుల ప్రారంభం మరియు ల్యాబ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుని ప్రశాంతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాజమండ్రి రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధికి విశేష కృషి చేస్తోందన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం , మరుగుదొడ్ల కొరకు మరికొన్ని నిధులు మంజూరుకు ప్రతిపాదన చేయాలని అధికారులకు ఆయన సూచించారు.

శాసనమండలి సభ్యులు గోపి మూర్తి మాట్లాడుతూ జిల్లాలో అతిపెద్ద పాఠశాలకు ఎమ్మెల్యే కృషిని అభినందిస్తూ విద్య ద్వారానే సమాజాన్ని మంచిగా తీర్చించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఏపీసీ సుభాషిని మాట్లాడుతూ ఈ పాఠశాల ఎమ్మెల్యే గారి దత్తత పాఠశాల అని, దానికి కావాల్సిన నిధులు సమకూర్చే ప్రయత్నం చేస్తామని, ఫర్నిచర్ కూడా ఒక నెలలో సర్దుబాటు చేస్తామని సందర్భంగా తెలియజేశారు. గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలు ద్వారా విద్యార్థులు బాగా చదవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాన్ని సభాధ్యక్షులు ప్రశాంతి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇతర



అధికారులు మా పాఠశాలకు కల్పిస్తున్న సౌకర్యాలకు ధన్యవాదములు తెలిపారు. పాఠశాల స్టాఫ్ సెక్రటరీ డి రాముడు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలను సాధించినప్పుడే పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ గెద్దాడ కృష్ణ, వైస్ చైర్మన్ ఎలుగుబంటి దుర్గారావు, మజ్జి పద్మావతి, ఎపిసి సుభాషిని , ఎంపీడీవో సునీల్ ఆర్బ్యా యంఈవో తులసి దాస్ ,చందు, ఉపాధ్యా యులు శ్రీనివాస్ , ఉమారాణి వెంకటలక్ష్మి రేఖ పూర్వ ప్రధానోపాధ్యాయులు బత్తిన రాజేశ్వరి ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పట్ల అవగాహన అప్రమత్తత అవసరం



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ మండల కేంద్రమైన అడ్డతీగలలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సతీష్ పర్యవేక్షణలో కౌన్సిలర్ వాసు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ మానవ శరీరంలో రోగ నిరోధక శక్తిని పూర్తిగా క్షీణింప చేసే అతి భయంకరమైన వ్యాధి ఎయిడ్స్ అని పేర్కొన్నారు అలాగే ఈ వ్యాధి హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు, బాధితులు రక్తం వేరొకరికి ఇవ్వడం ద్వారా మరియు వారికి వాడిన సూదులను ఇతరులకు ఉపయోగించడం ద్వారా, హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు కండోమ్ లేకుండా వేరొకరితో లైంగిక సంపర్కం పెట్టుకోవడం వల్ల వ్యాప్తి చెందుతుందని పేర్కొన్నారు. వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత లేకుండా వారికి మనోధైర్యం చెప్పడం ప్రతి ఒక్కరి బాధ్యతని గుర్తు చేశారు అలాగే మానవత్వంతో వారిని ఆదరించాలని పిలుపునిచ్చారు ఎయిడ్స్ బారిన పడిన బాధితులు ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదిస్తే ఉచితంగా మందులు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు అనంతరం ఆసుపత్రి నుండి స్థానిక వాల్మీకి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అడ్డతీగల మండల పేరా లీగల్ వాలంటీర్ సత్యనారాయణతో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. అడ్డతీగల సచివాలయం 1 పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో డాక్టర్ దేవి ప్రియాంక మరియు సిబ్బంది ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నినాదాలు చేస్తూ స్థానిక దేవి సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటేశ్వరరావుతో పాటు ఏఎన్ఎం సత్యవతి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి - ప్రిన్సిపల్ సునీత




**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం ఏడిస్తే ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.సునీత పిలుపునిచ్చారు. ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటో తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం నిర్వహించబడుతుందని, హెచ్ఐవి పై అవగాహన పెంచి అపోహను తొలగించాలన్నారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి విద్యార్థులు ర్యాలీ నిర్వహించి బాలాజీ చౌక్ సెంటర్లో మానవహారంగా ఏర్పడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రయాగమూర్తి ప్రగాఢ, కే. వెంకటేశ్వరరావు, ఎస్కే మదీనా, శివ ప్రసాద్, కే బంగార్రాజు, శ్రీలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 అర్జీలు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, మున్సిపల్ సిబ్బంది ప్రసాద్, ఐసిడిఎస్, ఇరిగేషన్, విద్యాశాఖ, సోషల్ వెల్ఫేర్ సిబ్బందితో పాటు, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లజర్లలో డిసెంబర్ 3న రైతన్న మీ కోసం కార్యక్రమం



– పాల్గొననున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

**నల్లజర్ల, మేజర్ న్యూస్ :** డిసెంబర్ 3న నల్లజర్లలో నిర్వహించనున్న "రైతన్న మీ కోసం" కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం నల్లజర్లలో ముందస్తు ఏర్పాట్లను స్థానిక శాసన సభ్యులు మద్దిపాటి వెంకటరాజుతో కలిసి ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పేందుర్తి వెంకటేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, సీఎం పర్యటన విజయవంతం చెయ్యడంలో అన్ని విభాగాలు సమన్వయం చేసుకుని ముఖ్యమంత్రి పర్యటనను పూర్తిస్థాయి సన్నద్ధతతో నిర్వహించాలన్నారు. ప్రోటోకాల్, భద్రత, ప్రజా రవాణా నియంత్రణ, హెలిప్యాడ్, స్టాల్స్, రైతుల సమావేశం, ముఖాముఖి ప్రతి అంశంపై క్షేత్రస్థాయిలో సమగ్ర ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్, భద్రత, సభా ప్రాంగణం, హెలిప్యాడ్, రవాణా %డ% పార్కింగ్, స్టాల్స్, రైతులతో ముఖాముఖి సమావేశం వంటి అంశాలపై విభాగాల వారీగా ఎస్పీ నరసింహ కిషోర్‌తో కలిసి ప్రత్యేక సూచనలు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పేందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను అత్యున్నత ప్రమాణాలతో విజయ వంతం చేయటానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా రైతులతో సీఎం ముఖాముఖి సమావేశం జరుగనున్నందున, కార్యక్రమ నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉంచాలని పేర్కొ న్నారు. ఈ క్రమంలో ముందస్తు ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ వై.మేఘా స్వరూప్, అదనపు ఎస్పీ మురళీ కృష్ణ, సీఎం కార్యాలయ అధికారి దానిష్, ఆర్డీవో రాణి సుస్మిత , జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవ రావు, ఇతర జిల్లా అధికారులు ఎన్. మల్లిఖార్జున రావు, నిర్మలా కుమారి, కె.వెంకటేశ్వర రావు, కె.లక్ష్మీ నారాయణ, ఎస్‌బివి రెడ్డి, వి. శాంతామణి, వలి, తాతారావు, బి లక్ష్మీ నారాయణ, బి వి గిరి, టీ తిలక్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# ఉచిత అన్నా క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం నిర్వహించిన ఎమ్మెల్యే



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం నిరుపేదలకు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ ఆశీస్సులతో దాతల సహకారంతో ప్రతి సోమవారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న ఉచిత అన్నా క్యాంటీన్ కు ఈ సోమవారం ఆర్థిక సహాయం అందించిన దాత గండేపల్లి మండలం ఎన్ టి రాజా పురం గ్రామానికి చెందిన స్వర్గీయ కానుకొలను సూర్యారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు రాజు ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. ఉచిత అన్నా క్యాంటీన్‌కు ముఖ్య అతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ అన్న క్యాంటీన్ పరిశీలి ంచారు. ఈ సందర్భంగా గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో పేదల ఆకలి తీర్చేందుకే జగ్గంపేటలో దాతల సహకారంతో నాలుగున్నర సంవత్సరాలుగా ఉచిత అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ భవనం పూర్తయిందని అతిత్వరలోనే అన్నా క్యాంటీన్ ప్రారంభిస్తామని అన్నారు. ఈ వారం రాజు ఆర్థిక సహాయంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, దేవరపల్లి మూర్తి, పాండ్రంగి రాంబాబు, రేఖ బుల్లి రాజు, పీలా మహేష్, కానుకొలను వీర వెంకట సత్యనారాయణ, సానిపిని విశ్వేశ్వరరావు, సానిపిని వీర్రాజు చౌదరి, బొల్లిన వాసు, కాటేపల్లి శివ, పెద్దకాపు, సూరిబాబు, వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు భరోసా కల్పించేలా పింఛన్ల పంపిణీ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమానికి తొలి ప్రాధాన్యత లభిస్తుందని జగ్గపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వ్యాఖ్యానించారు. పొద్దు పొడవకముందే ప్రతీ నెలా మొదటి రోజునే అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లతో నిరుపేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. సోమవారం జగ్గంపేట మండలం మల్లిసాల లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వయంగా లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 నెలల్లో కూటమి ప్రభుత్వ పాలనలో 50వేల కోట్ల రూపాయలు ఒక్క పెన్షన్ల మీద ఖర్చుపెట్టిందని ప్రజల్లో ఉండి ప్రజలకు సేవ చేయాలనే నాయకత్వంలో పనిచేస్తున్న చిత్తశుద్ధి ప్రభుత్వం ఇది అని ఆయన అన్నారు. అదేవిధంగా మల్లిసాల గ్రామంలో 500 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టి 5000 మందికి ఉద్యోగాలు ఇవ్వడానికి సింగపూర్ నుండి ప్రవాస భారతీయులు వస్తున్నారని, అదేవిధంగా భూపతిపాలెంలో ఎడ్యుకేషనల్ హబ్ పెట్టి ఈ ప్రాంత వాసులకు అన్ని రకాల విద్యను ఒకే చోట అందుబాటులోకి తేవాలని ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఎవరైనా పెన్షన్లు పంపిణీ చేసేటప్పుడు పంచాయతీలో ఇంటి పన్ను కట్టాలి, నీటి పన్ను కట్టాలి అని లబ్ధిదారులు వద్ద డబ్బులు వసూలు చేస్తే వారిపై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, సర్పంచ్ సర్వసిద్ధి నూక రత్నం లక్ష్మణరావు, దాసరి సీతారామకృష్ణ, ముండ్రు ఎర్రబాబు, పల్లికొండ భద్రం, కానవరెడ్డి సూర్య కుమారి రామకృష్ణ, ఎండిఓ చంద్రశేఖర్, రేఖ బుల్లి రాజు, సియాధుల పెద్దకాపు, సర్వసిద్ధి రాము, మిరియాల సత్యనారాయణ, గుమ్మల్ల అనంతలక్ష్మి, ఇంజరపు దుర్గబాబు, జొన్నాడ వీరబాబు, సియాధుల శివ, తోగరు యేసు, బొమ్మిడి చక్రం, తదితరులు పాల్గొన్నారు.

# 90శాతం పింఛన్ల పంపిణీ



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ అడ్డతీగల మండలంలో డిసెంబర్ ఒకటో తేదీ సోమవారం ఒక్క రోజు లోనే 90 శాతం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసినట్లు అడ్డతీగల మండల ఎంపీడీవో కుమార్ తెలిపారు. మండలంలో మొత్తం 5240 మంది పింఛను లబ్ధిదారులు ఉండగా సోమవారం ఒక్కరోజే 4639 మంది లబ్ధిదారులకు గ్రామ సచివాలయ సిబ్బంది ద్వారా సామాజిక పింఛన్లను పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మిగిలి ఉన్న 601 పింఛన్లను మంగళవారం పూర్తిస్థాయిలో పంపిణీ చేస్తామని వెల్లడించారు.

## విద్యాశాఖ అధికారులతో ఎమ్మెల్యే నల్లమిల్లి సమావేశం



**అనపర్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని, రామవరం గ్రామంలో అనపర్తి నియోజవర్గానికి సంబంధించిన అనపర్తి, బిక్కవోలు, రంగంపేట మరియు పెదపూడి మండలాల విద్యాశాఖ అధికారులతో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈనెల 5వ తారీఖున నిర్వహించబడుతున్న మెగా పిటిఎమ్ అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకం ప్రకారము తప్పనిసరిగా నిర్వహించి విజయవంతం చేయాలని, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక ప్రకారము కార్యక్రమ నిర్వహించుకోవాలని అన్నారు.

ప్రతిష్టాత్మకంగా నిర్వహించు మెగా పిటిఎం కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులను, ఎస్ ఎం సి కమిటీ సభ్యులను, ప్రజా ప్రతి నిధులను, అధికారులను, పూర్వపు విద్యార్థులను పాఠశాల దాతలను ఆహ్వానించి, విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించి, పాఠశాల ప్రగతిని సమావేశానికి విచ్చేసిన వారందరికీ వివరించాలని, కూటమి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధన ప్రకారం అన్ని అంశాలను విజయవంతముగా నిర్వహించాలని తెలియజేశారు.

## పింఛన్ల పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదు

– జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పింఛన్లు పంపిణీలో అవకతవకలు జరిగితే సహించేది లేదని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు హెచ్చరించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధి నీలాద్రి రావు పేట గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్లు పంపిణీలో ఎటువంటి అవకతవకలు జరగకుండా లబ్ధిదారు వందలకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలన్నారు. అలాగే ఒకటో తేదీనే అధిక శాతం పింఛన్లు పంపిణీ చేయాలని మిగిలినవి మూడో తేదీ లాగా ముగించాలన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ పై లబ్ధిదారులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట స్థానిక ఎంపీడీవో కర్రీ హరికృష్ణ సత్య రెడ్డి, స్థానిక పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మండలాల్లో సమస్యలు పరిష్కరించాలి






**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ మండలాల పరిధిలోని సమస్యలు దరఖాస్తుదారుల అర్జతలను బట్టి తహసిల్దార్లు పరిష్కరించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ వారి కార్యాలయం సమావేశపు హాలులో రంపచోడవరం, చింతూరు డివిజన్లలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, 11 మండలాల తహసిల్దార్లు, డిప్యూటీ తహసిల్దార్లు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో వివిధ రకాల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీపూజ, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సరళ వందనం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కు వచ్చిన సమస్యలు తహసిల్దార్ల పరిధిలో వివిధ సమస్యలు పరిష్కరించాలన్నారు. కొన్ని సమస్యలు రెవెన్యూ శాఖలో పరిష్కారం కానివాటిని సివిల్ కోర్టులలో పరిష్కరించుకోవచ్చని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాల సమస్యలు పరిష్కరించాలన్నారు. మండలాలలో పరిష్కారం కాని సమస్యలు డివిజన్ స్థాయి, జిల్లా స్థాయిలో పరిష్కారం కొరకు నివేదికలు సమర్పించాలన్నారు. మండల తహసిల్దార్లు వీఆర్వోలు, ఆర్ఐ లతో వివిధ సమస్యలపై తహసిల్దార్లు రివ్యూ చేయాలన్నారు. వారసత్వ భూములకు మ్యూటేషన్లలో ఆధార్ కార్డ్, పేరు, మొబైల్ నెంబర్లు తప్పులు సరిచేయాలన్నారు. నిరుపేదలకు ఇండ్లు ఏర్పాటు చేయుటకు భూములు గుర్తించి నివేదికల సమర్పించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వం ద్వారా ఇంటి స్థలములు నిరుపేదలకు కేటాయించిన వాటిలో గృహాలు నిర్మించింది లేనిది ఆయన ఆరా తీశారు. ఈ ప్రాంతంలోని ముఖ్యమైన రహదారుల ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్యలకు ఆయన ఆరా తీశారు. ఏజెన్సీలో గిరిజనుల నుండి వాటర్ ట్యాక్స్ తప్పకుండా కట్టించాలన్నారు. సివిల్ సప్లై ద్వారా 11 మండలాల్లో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నది అదేవిధంగా ప్రతి నెల ఎన్ని మెట్రిక్ టన్నులు రేషన్ లబ్ధిదారులకు సరఫరా చేయుచున్నది, ఈ-కేవైసీ ఏ విధంగా చేయుచున్నది ఆయన ఆరా తీశారు. ఈ సంవత్సరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యం అమ్మే విధంగా అవగాహన కల్పించాలని, అదేవిధంగా ఎన్ని గోనె సంచులు ఉన్నది అదేవిధంగా ఒక్కొక్క మండలంలో వరి కోతలు కొయుటకు ఎన్ని హార్వెస్టర్లు పనిచేయుచున్నది ఆయన ఆరా తీశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీపూజ మాట్లాడుతూ అన్ని మండలాలకు సంబంధించిన డిజిటల్ అసిస్టెంట్లతో సంబంధిత తాసిల్దారులు వివిధ రకాలైన సర్టిఫికెట్లు జారీ చేయుటకు ఎప్పటికప్పుడు రివ్యూ నిర్వహించాలన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్ మాట్లాడుతూ గంగవరం గ్రామంలో కొండ మొదలు గ్రామస్తులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ల్యాండ్ టు ల్యాండ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు ఎల్ఎంసి స్పెషల్ కలెక్టర్ సరళ వందనంతో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో, తాసిల్దార్లతో పోలవరం ప్రాజెక్టు ముంపునకు గురైన బాధితులకు ల్యాండ్ టు ల్యాండ్, ఆర్ అండ్ ఆర్ కాలనీలు ఏర్పాటు చేయుటకు ఒక్కొక్క మండలంలో ఎన్ని ఎకరాల భూమిని వ్యవసాయ సాగు అనువైనవి గుర్తించినది మండలాల వారిగా జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. వ్యవసాయానికి అనువుగా ఉన్న భూములు జియాలజిస్టులతో, వ్యవసాయ శాఖ అధికారులతో, హార్టికల్చర్ అధికారులతో, తాసిల్దార్లతో, ఆర్ఐ లతో, వీఆర్ఓ లతో ఒక టీం గా ఏర్పడి బాధితులకు నచ్చే విధంగా భూములు ఇంటి స్థలాలు గుర్తించి ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు అంబేద్కర్, కె.నాజరయ్య, బి.చంద్రశేఖర్, వై.వెంకటేశ్వర్లు, బాలకృష్ణ, జిల్లా సర్వే అధికారి కె.దేవేంద్రుడు, ఏఎంఓ విజయభాస్కర్, డిప్యూటీ సర్వే ఆఫ్ ఇన్స్పెక్టర్ ఎం.లక్ష్మణ్, తహసిల్దార్లు సిహెచ్.శ్రీని వాసరావు, కరక సత్యనారాయణ, పి.బాలాజీ, దొరకయ్య, వేణుగోపాల్, ఏ.వి.సత్యనారాయణ, డిప్యూటీ తాసిల్దార్లు, మండల సర్వేర్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

**- కానూరు పిహెచ్సి వద్ద పెరవలి మండలం లైన్స్ క్లబ్ మరియు పిహెచ్సి సిబ్బందిచే ర్యాలీ**




**పెరవలి, మేజర్ న్యూస్ :** "డిసెంబర్ 1 వ తేదీ సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పెరవలి మండలం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సహకారంతో ఎయిడ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కానూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ పి తేజశ్రీ నాయకత్వం వహించి ఎయిడ్స్ వ్యాధి పై ర్యాలీకి విచ్చేసిన వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానూరు సర్పంచ్ భావన మధు పూర్ణచందు, ఎంపిహెచ్ ఈవో ఏ రాజమోహన్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఆశాజ్యోతి, సూపర్వైజర్ కె.వి నాగేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్లు ప్రేమ్ కుమార్, దుర్గాప్రసాద్, ఎమ్మెల్హెచ్పీలు, ఆశ వర్కర్లు పెరవలి మండలం లయన్స్ క్లబ్ సెక్రెటరీ సలాది ఉదయభాస్కరరావు, ట్రెజరర్ బూరుగుపల్లి రాజు, పాస్ట్ ప్రెసిడెంట్ కోలా సీతయ్య నాయుడు, డైరెక్టర్ యాతం రామకృష్ణ ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవలో వెంకటరెడ్డి స్ఫూర్తి అభినందనీయం - త్రినాధ్ రెడ్డి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** రామవరం గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కర్రి వెంకటరెడ్డి సేవలు అభినందనీయమని, ప్రస్తుత యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని అన్ని రంగాల్లోనూ రాణించాలని కోస్తా ఆంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కర్రి త్రినాధ్ రెడ్డి అన్నారు. ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలనే తత్వం వెంకటరెడ్డిలో కనిపిస్తుందని అన్నారు. తూర్పు గోదావరి జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షునిగా వెంకటరెడ్డి ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా త్రినాధ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక సామాజిక సేవ రంగాల్లో విశేషమైన సేవలు అందిస్తూ, సమాజ సేవా కార్యక్రమాలతో పాటు, వ్యాపార రంగం ద్వారా అనేకమందికి ఉపాధి కల్పించి పలువురుకు స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు.రైతు కుటుంబంలో జన్మించిన వెంకటరెడ్డి అంచలంచెలుగా ఎదిగి ఈ రోజున జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్ష బాధ్యతలు నిర్వహించడం తన కష్టానికి, కృషికి నిర్వచనం అని అన్నారు. రైస్ మిల్లర్స్ సమస్యలు పరిష్కరించడానికి వెంకటరెడ్డి మార్గదర్శక నిలుస్తారని అన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్స్ అధినేతల మాట్లాడుతూ మంచితనానికి మారుపేరు నిలిచిన వ్యక్తి వెంకటరెడ్డి అని, రైస్ మిల్ రంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి వెంకటరెడ్డి అని, జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రథసారథిగా బాధ్యతలు చేపట్టిన వెంకటరెడ్డిని కోస్తాంధ్ర రెడ్డి సంఘం గౌరవ సలహాదారు తాడి రామచంద్రారెడ్డి, యువ వ్యాపారవేత్త తాడి శశిధర్ రెడ్డి, కోస్తా ఆంధ్ర రెడ్డి సంఘం ప్రతినిధులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, మల్లిడి సూరారెడ్డి, సత్తివీ రెడ్డి, గుడిమెట్ల కనికి రెడ్డి, వివిధ రంగాల చెందిన ప్రముఖులు పుష్పమాలలతో ఘనంగా సత్కరించారు.

# నేడే హనుమద్ వ్రతము



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ గోదరిగుంట జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో మంగళవారం హనుమద్వ్రత శ్రీ హనుమద్ వ్రత విశేష పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేద పండితులు యాతగిరి మద్వేష్ తెలిపారు. ఆరోజు ఉదయం 8 గంటల నుండి శ్రీ దాసాంజనేయ స్వామివారికి పూజలు, సింధూరం పూజలు, తమల పాకు పూజ, మధు అభిషేకం, అప్పాల నివేదన జరుగుతుందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం వల్ల సంపద, ఆరోగ్యం, ధైర్యం, శ్రేయస్సు లభిస్తాయి, అంతేకాకుండా కార్యసిద్ధి కూడా వరిస్తుందని కష్టాలు తొలగుతుందని ప్రతీతి. మార్గశిరం మాసంలో శుక్లపక్ష త్రయోదశి నాడు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం ఆచారంగా వస్తోంది. ఈ ఆంజనేయస్వామివారిని పూజించడం వల్ల కోరికలు తప్పకుండా నెరవేరుతాయి అన్న నమ్మకం భక్తుల్లో ఉంది. మంగళవారం రోజున ఈ పూజా కార్యక్రమం రావడం అదృష్టంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. భక్తులందరూ విశేష పూజా కార్యక్రమాల్లో పాల్గొని తమ గోత్రనామాలతో పూజ నిర్వహించవలసిందిగా కోరారు. ఇతర వివరాలకు 96406 62837, 80740 53986లో సంప్రదించాల్సిందిగా కోరారు.

## ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసి ఎన్.ఎస్.ఎస్.విద్యార్థుల ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం వెంకటాపురం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా.కె.రవిశంకర్ తెలిపారు. ఎయిడ్స్ గురించి గ్రామస్థులకు అవగాహన కల్పించడం, నివారణ చర్యలు ప్రోత్స హించడం మరియు ఎయిడ్స్ బాధితుల పై ఉన్న సామాజిక ముద్రను తొలగించడం మొదలైనవి ఈ ర్యాలీ యొక్క ముఖ్య లక్ష్యంగా ప్రిన్సిపాల్ డా కె.రవిశంకర్ తెలిపారు. గ్రామ ప్రజలు, స్థానిక వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది,ఎన్.ఎస్.ఎస్. విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామ వీధుల్లో బ్యానర్లు, ప్లకార్డులు పట్టుకుని, నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ఎయిడ్స్ బాధితుల పట్ల ఐక్యత, సహానుభూతి సూచిస్తూ ఎర్ర రిబ్బన్లు పంపిణీ చేయడం జరిగింది అని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఎన్.ఎస్.ఎస్. కమిటీ కోఆర్డినేటర్ పి.ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసాలు, ఇంటరాక్టివ్ సెష న్లు నిర్వహించి, రెగ్యులర్‌గా హెచ్.ఐ.వి. పరీక్షలు చేయించు కోవడం, సురక్షిత చర్యలు పాటించడం, బాధితుల పట్ల మానవీయంగా ప్రవర్తించడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమం విశ్వవిద్యాల యం ప్రతినిధులు మరియు గ్రామ పెద్దల సమక్షంలో జరిగింది. ప్రారంభ ప్రసంగంలో డిప్యూటీ ప్రో-ఛాన్సలర్ డా. ఎం.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, "మానవ సేవయే మాధవ సేవ అని విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు సమాజ సేవలో భాగం కావాలి" అని పిలుపునిచ్చారు. యువత సామాజిక విలువలు అలవర్చుకోవాలని, సమాజ ప్రయోజనానికి తమ సమయాన్ని అంకితం చేయాలని ఆయన సూచించారు. డీన్,డా.డి. కిషోర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను అర్థం చేసుకుని విద్యార్థులు జ్ఞానాన్నిప్రాక్టికల్‌గా ఉపయోగించడానికి ముందుకు రావాలని సూచించారు. గ్రామ పెద్దలు కుంచే రాజా, అలాగే పంచాయతీ కార్యదర్శి ఎం. సత్యనారాయణ పాల్గొనగా డా. బి. రాంబాబు మార్గదర్శకత్వంలో, అధ్యాపకులు డా. పి. విజయ్ కుమార్, డా.బి. హేమ నాగమణి సహకారంతో 50 మంది చీరూ వాలంటీర్లు చురుకుగా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పరిశుభ్రత, ఆరోగ్య అవగాహన, సేవా కార్యక్రమాలు సమాజానికి మేలు చేసే విధంగా అమలు చేశారు.

# మైనింగ్ మాఫియాకు కొమ్ము కాస్తూ... బాధితులకు అన్యాయం చేస్తారా?



– ఐటిడిఏలో గిరిజనులు ధర్నా, పిఓ కు వినతి

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : బాధితులకు అండగా ఉన్న ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై మైనింగ్ మాఫియా రెవిన్యూ, మైనింగ్, పోలీసులు చేతులు కలిపి బాధితులు పై దాడులు చేయించడమే కాకుండా, దాడికి గురైన బాధితులు పైనే కేసు పెట్టడాన్ని గ్రామ బహిష్కరణ కేసును తప్పు దోవ పట్టించినందుకు నిరసిస్తూ బాధితులు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం రంపచోడవరం ఐటీడీఏ వద్ద ధర్నా చేయడం జరిగింది. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారికి వినతి పత్రాన్ని అందజేసారు. రంపచోడవరం మండలం నరసాపురం సమీపంలో నల్లరాయి క్వారీల వలన పంట పొలాల నష్టపోతున్నాయని, నివాస గృహాలు పగిలిపోతున్నాయని, విచ్చలవిడిగా బాంబ్ బ్లాస్టింగ్ జరగడం వల్ల ఆస్తి నష్టం జరుగుతుందని, పర్యావరణ కాలుష్యం జరుగుతుందని ఎనిమిది నెలల నుండి బాధితులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ చేస్తున్న పోరాటాన్ని అణిచివేయటానికి బాధితులకు అండగా ఉన్న ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులపై మైనింగ్ మాఫియా రెవిన్యూ, మైనింగ్, పోలీసులు చేతులు కలిపి బాధితులు పై దాడులు చేయించడమే కాకుండా, రంపచోడవరం ఎమ్మార్వో, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్, పోలీసులు కలిసి చేస్తున్న కుట్రలపై వివరించడం జరిగింది. స్పందించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి విచారణకు ఆదేశించడం జరిగింది. అనంతరం జరిగిన సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు కాకి మధు మాట్లాడుతూ ఏజెన్సీలో చట్ట విరుద్ధంగా నడుస్తున్న మైనింగ్ లకు కొమ్ముకాస్తూ బాధితులపై దాడులకు పురుగొలుపుతున్న రంపచోడవరం ఎమ్మార్వో, ఎస్సై, మైనింగ్ ఏడి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకపోవడం వలన బాధితులపై దాడులు, వారికి అండగా నిలిచిన ఆదివాసి నాయకులపై దాడులు జరుగుతున్నాయని మైనింగ్ మాఫియాలతో కుమ్మక్కైన ఆదివాసి ద్రోహులు, అధికారులు ఇటువంటి సంఘటనలకు పాల్పడుతున్నారని దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఉన్నత అధికారులు క్షేత్రస్థాయి దర్యాప్తు చేసి మైనింగ్ వల్ల జరుగుతున్న నష్టాన్ని పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలని ఏజెన్సీలో విచ్చలవిడిగా నడుస్తున్న అక్రమ మైనింగ్ లపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

అనంతరం ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ స్థానిక అధికారులు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారిని తప్పుదోవ పట్టిస్తున్నారని, తప్పుడు నివేదికలతో క్వారీ బాధితులకు అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. క్వారీపై ఫిర్యాదు చేసినందుకు గ్రామ బహిష్కరణ జరిగిన సంఘటనపై పోలీస్ అధికారులు జిల్లా ఎస్పీ కు తప్పుడు నివేదిక పంపించారని, ప్రత్యేక అధికారులను నియమించి గ్రామ బహిష్కరణ కేసును నమోదు చేయించాలని క్షేత్రస్థాయి విచారణ జరిపించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. స్థానికంగా ఉన్నటువంటి అధికారులు నరసాపురం మైనింగ్ కి అండగా ఉంటూ ఇప్పటివరకు తిన్న ముడుపులను కచ్చితంగా కక్కిస్తామని, ఎంతమంది ఎలాంటి దాడులకు పురిగొలిపిన ఆదివాసి సంక్షేమ పరిషత్ తన శాంతియుత ఉద్యమాన్ని బాధితులు తరుపున కొనసాగిస్తుందని ఆయన అన్నారు. ముడుపుల మత్తులో మునిగిపోయిన కొంతమంది ఆదివాసులు మరియు అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి అన్యాయం పట్ల కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ముందుకు రావాలని లేదంటే ద్రోహులుగా మిగిలిపోతారని అందుకు తగిన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది అని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ ఉద్యమాన్ని ఇంతటితో ఆపేది లేదని ఉద్యమం దశలవారీగా అంచలంచలుగా ముందుకు వెళుతూనే ఉంటుందని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల సూర్యనారాయణ, తెల్లం లక్ష్మణ్ రావు, డివిజన్ అధ్యక్షులు మోడిగా నూకరాజు, ప్రధాన కార్యదర్శి జోడి ప్రదీప్ కుమార్ దొర, పీతా ప్రసాద్, కారు అరుణ కుమారి, పోడియం అరుణకుమారి, బల్లెం గంగాభవాని, చోడి ఏడుకొండలరావు, కంగాల అబ్బాయి దొర, కూర చిట్టిబాబు, చిలకమ్మ, చోడి అనిల్ కుమార్ దొర, జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సంఘం ఈ కార్యక్రమానికి మద్దతుగా నిలిచింది.

# పదవీ విరమణ చేసిన టీచర్‌కు ఘనసన్మానం



పెరవలి, మేజర్ న్యూస్ : ఖండవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (ఫిజికల్ సైన్స్)గా పనిచేసి పదవీ విరమణ చేసిన యినగడప సత్యనారాయణ మూర్తి అభినందన సత్కార సభ డిసెంబర్ 1వ తేదీ సోమవారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ బొర్రా గోపి మూర్తి మాట్లాడుతూ విద్యాశాఖలో ప్రస్తుతం అమలు చేస్తున్న కొన్ని విధానాలపై అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం సరఫరా చేసిన అసెస్మెంట్ బుక్స్ లో పరీక్షలు నిర్వహణ అశాస్త్రీయంగా ఉన్నాయని, ఈ విధానాన్ని మార్చాలని కోరారు.

2009 సం.కి ముందు చేరిన సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలనికోరారు.అనంతరం 34 ఏళ్లపాటు విద్యా బోధనలో విశేష సేవలు అందించి పదవీ విరమణ చేసిన సత్యనారాయణ మూర్తి ని ఎమ్మెల్సీ,బొర్రా గోపి మూర్తి, యుటిఎఫ్ నాయకులు తోటి ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పెద్దలతో పాటు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వి.వెంకట రమణ, రాష్ట్ర కౌన్సిలర్ పి.వెంకటరాముడు, యుటిఎఫ్ పశ్చిమ గోదావరి జిల్లా ఆడిట్ సభ్యులు రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి తారాకృష్ణ, మండల అధ్యక్షులు పి.నరేంద్ర బాబు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

–అజ్జరం అంగన్వాడి సెంటర్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించిన పెరవలి పిహెచ్సి డాక్టర్ రాజనాల ప్రసాద్

**పెరవలి, మేజర్ న్యూస్** : జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల అంగన్వాడి సెంటర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు రొటీన్ చెకప్ చేయాలని మౌఖిక ఆదేశాల అనుసరించి డిసెంబరు 1వ తేదీ సోమవారం పెరవలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజనాల ప్రసాద్ పెరవలి మండలం అజ్జరం గ్రామంలోని 17 నెంబర్, 19వ నెంబరు, 216 నెంబర్ల అంగన్వాడి సెంటర్లను తనిఖీ చేసి అక్కడ విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలలో హేమోగ్లోబిన్ శాతం, బాడీ మాస్ ఇండెక్స్‌తో కూడిన కేస్సీట్లను అంగన్వాడీ టీచర్లకు అందజేసి ఈ రికార్డును మైంటైన్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజనాల ప్రసాద్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ సాధారణ వైద్య పరీక్షల్లో ఏదైనా తేడాలు ఉంటే అటువంటి పిల్లలను గుర్తించి వారిని రాజమండ్రిలోని డిస్టిక్ ఎర్లీ



ఇంటర్వెన్షన్ సెంటర్ రాజమండ్రి వారికి రెఫర్ చేస్తామని అన్నారు. ఇది ఒక ప్రత్యేక కార్యక్రమంగా చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుధా, ఆశా వర్కర్లు వై రూపవతి, సిహెచ్ వెంకటలక్ష్మి, కే బాలచంద్రిక, అంగన్వాడీ టీచర్లు పి మీన మాణిక్యం, దుర్గ, మేరీ కుమారి, ఆయాలు జ్యోతి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# ప్రతి అర్జీకి నిర్ణీత సమయంలోనే పరిష్కారం

–కలెక్టరేట్ పీజిఆర్ఎస్ లో 178 అర్జీలు స్వీకరణ

– జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్** : జిల్లా స్థాయి పీజేఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా 178 అర్జీలు సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ మాట్లాడుతూ, ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని నిర్ణీత సమయంలో పరిష్కరించడం తప్పనిసరి అని పేర్కొన్నారు. అర్జీల స్వీకరణ, పరిష్కార ప్రక్రియలో సమయపాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పరిష్కారం అనంతరం ఐవీఆర్ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయం సేకరించబడనున్నందున, అధికారులు పూర్తి జవాబుదారీతనంతో వ్యవహరించాలని ఆదేశించారు. పట్టణ సేవలు, భద్రత మరియు చట్ట సంరక్షణకు సంబంధించిన సమస్యలను ప్రజా వేదికపై ఉంచగా, సంబంధిత శాఖల అధికారులు వాటిని ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఆధ్యాత్మికతకు ఆదరణ ఎక్కువ

– భజన కళాకారుల సంక్షేమ సంఘ నాయకులు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్** : నేటి సమాజంలో ఆధ్యాత్మికతకు ఇప్పుడు, ఎప్పుడు ఆదరణ ఎక్కువగా ఉంటుందని, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు, సంఘ ఉపాధ్యక్షులు ఇనుగంటి రామకృష్ణ, సంఘ వ్యవస్థాపకులు ఎలిశెట్టి కామరాజు, జాయింట్ సెక్రటరీ పచ్చిపాల ప్రసాద్‌రావు, డైరెక్టర్ కరెడ్ల వెంకటరమణ పేర్కొన్నారు. పెద్దాపురం మండలం, గోరింట గ్రామంలో శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యులు కోన లోవరాజు (తండ్రి కోన సుబ్బారావు ఇటీవల స్వర్గస్తులయ్యారు) కుటుంబ సభ్యులను భజన కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు, ఇంటి రాజు, శ్రీ ఓంశక్తి మహిళా భజన సమాజం సభ్యులు, శ్రీ షిరిడి సాయి మహిళా భజన సమాజం సభ్యులు పరామర్శించినవారిలో ఉన్నారు.

ఈ సందర్భంగా లోవరాజు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని (ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా శ్రీ విఘ్నేశ్వర భజన కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు రూ.5000/-, శ్రీ శివరామ బాలభక్త భజన సమాజం సభ్యులు, శ్రీ ఓంశక్తి మహిళా భజన సమాజం సభ్యులు, శ్రీ షిరిడి సాయి మహిళా భజన సమాజం సభ్యులు కలసి రూ.15,000/- అందజేశారు) వారు అందజేశారు. ఈ సందర్భంగా కోన లోవరాజు మాట్లాడుతూ తనకు కష్టకాలంలో సహకరించిన భజన కళాకారుల సంఘ సభ్యులకు తన తరపున, తన కుటుంబం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

**గండేపల్లి, మేజర్ న్యూస్** : విద్యుత్ షాకుతో వాసంశెట్టి శివ సూర్యనారాయణ 24 మృతి చెందినట్లు గండేపల్లి పోలీసులు తెలిపారు.

వారి తెలిపిన వివరాల ప్రకారం గండేపల్లి మండలం కే , సూరంపాలెం గ్రామానికి చెందిన మృతుడు వాసంశెట్టి శివసూరి నారాయణ తాపీ పని నిమిత్తం సోమవారం పి, నాయకుపల్లి గ్రామం తాళ్లూరి శ్రీను ఇంటి పని నిమిత్తం వెళ్లినట్లు తెలిపారు. అయితే డాబాపై పిట్టగోడ కట్టుటకు ఐరన్ ఊసలు మెడ పైకి తెచ్చే క్రమంలో ప్రమాదవశాత్తు ఇంటిపై ఉన్న 11 కెవి ఎలక్ట్రికల్ వైర్ ఐరన్ ఊసలకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు మృతుడు మేనమామ కడియం వీర వెంకట సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గండేపల్లి పోలీసులు తెలిపారు.

# ఏపీ సినిమాటోగ్రఫీలో నూతన శకం ప్రారంభం




**-గ్లోబల్ బ్రాండ్‌గా నిలుస్తోన్న తెలుగు సినిమాలు**
**-దేశంలోనే సినిమా షూటింగ్ లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా ఏపీని నిలుపుతాం**
**-ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరిస్తాం**
**-భారత దేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తాం.. కలిసి పనిచేసి తెలుగు చలన చిత్ర పరిశ్రమలో నూతన అధ్యాయం సృష్టిద్దాం**

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని ఈ క్రమంలో ఏపీ సినిమాటోగ్రఫీకి కొత్త శకం ఆరంభమైందని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. ముంబయి జుహూలోని జేడబ్ల్యూ మారియట్ హోటల్ లో డిసెంబర్ 1, 2 తేదీల్లో జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ - 2025' లో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరించడానికి వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు తెలుగు సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక విజనరీ డాక్యుమెంట్ అని అభివర్ణించారు.భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తామని, కలిసి పనిచేద్దామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు.

-తెలుగు సినిమా - గ్లోబల్ బ్రాండ్:మంత్రి కందుల దుర్గేష్

మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, హిందీ తర్వాత భారతదేశంలో తెలుగు సినీ పరిశ్రమ రెండవ అతిపెద్దదిగా నిలిచిందన్నారు. ఇది జాతీయ చలనచిత్ర పరిశ్రమకు దాదాపు 20% వాటాను అందిస్తోందని స్పష్టం చేశారు. 'బాహుబలి, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ, పుష్ప సిరీస్ లు, సలార్, ఓజీ' వంటి ప్రపంచ స్థాయి సినిమాలు కథాకథనం, విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ నాణ్యతలో అద్భుతంగా ఉండి బాక్సాఫీస్ కలెక్షన్లలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసి తెలుగు సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయని, తెలుగు సినిమాను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చాయని తెలిపారు. చేశాయన్నారు.తమిళనాడు తర్వాత అత్యధికంగా ఏపీలో 1,103 స్క్రీన్లు ఉన్నాయని, ఈ రంగానికి తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు.

**-త్వరలోనే నంది అవార్డులు, నంది నాటకోత్సవాల పనురుద్ధరణ:మంత్రి కందుల దుర్గేష్**

భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగ భవిష్యత్తు శక్తివంతంగా ఉందని, డిజిటల్‌గా, ప్రపంచవ్యాప్తంగా తమ రంగం విస్తరించి ఉందని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఈ పరివర్తనలో ముందంజలో ఉండటానికి కృతనిశ్చయంతో ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తామని స్పష్టం చేశారు.

**-ఏపీలో పెట్టుబడి పెట్టడం వల్ల విస్తృత ప్రయోజనాలు: మంత్రి కందుల దుర్గేష్**

భారతీయ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఏపీ ప్రభుత్వం కల్పిస్తున్న ముఖ్య ప్రయోజనాలను ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ఏపీలో పర్యాటక, ఆతిథ్య రంగాలకు 'పరిశ్రమ హోదా' కల్పించడం వల్ల అన్ని రకాల రాయితీలకు త్వరితగతిన అర్హత లభిస్తుందని స్పష్టం చేశారు. 2029 నాటికి ?25,000 కోట్లు ( ప్రైవేట్ పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటికే ఇప్పటికే దాదాపు రూ.24,000 కోట్ల పెట్టుబడుల పైప్‌లైన్‌ను కలిగి ఉందని, మరో రూ.6,000 కోట్లకు పైగా పెట్టుబడులకు ప్రభుత్వ అనుమతులు లభించాయని వివరించారు.

**AI,VFX, గేమింగ్ వంటి రంగాలకు ఏపీని గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతాం:మంత్రి దుర్గేష్**

ఆంధ్రప్రదేశ్‌ను 2047 నాటికి $2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే 'స్వర్ణాంధ్ర విజన్' తమ లక్ష్యమని మంత్రి దుర్గేష్ తెలిపారు. AI, VFX, గేమింగ్ వంటి రంగాలకు ఏపీని గ్లోబల్ హబ్‌గా ('ఆంధ్రా వ్యాలీ') మార్చేందుకు భారీగా పెట్టుబడి పెడుతున్నామని వెల్లడించారు. బీచ్‌ల నుండి నదుల వరకు , తీర్థయాత్రల నుండి హిల్ స్టేషన్ల వరకు ఆంధ్రప్రదేశ్ సహజ సౌందర్యం,సాంస్కృతిక వారసత్వాల అద్భుతమైన మిశ్రమాన్ని అందిస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. విశాఖపట్నం, భీమునిపట్నం మరియు కాకినాడ వంటి స్వచ్ఛమైన బీచ్‌ల నుండి గోదావరి మరియు కృష్ణ నదుల సుందరమైన తీరాల వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పర్యాటకులకు స్వర్గధామం అని పేర్కొన్నారు. తిరుపతి, శ్రీశైలం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు కోట్లాది మంది భక్తులు తరలివస్తారని, "ఆంధ్రా కాశ్మీర్"గా పిలువబడే అరకు లోయ, లంబసింగి వంటి చల్లని హిల్ స్టేషన్లకు ప్రకృతి ప్రేమికులు భారీగా తరలివచ్చి ఆస్వాదిస్తారని తెలిపారు.

# గృహ నిర్మాణ సంస్థ సర్వే పొడిగింపు

**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి మండలం హౌసింగ్ కార్యాలయంను డిసెంబర్ 1 వ తేదీ సోమవారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి. ఎస్ చాంబర్లీన్ విజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు రెండు వారాల వరకు ఆవాస్ ప్లస్ సర్వే పొడిగింపు నమోదు కార్యక్రమనకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. ప్రధానమంత్రి ఆవాస యోజన పథకంలో సొంత స్థలం లేఔట్స్ పట్టాలు కలిగిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలనుకున్న వారికి ఈనెల 14వ తేదీ వరకు సర్వే యాప్ గ్రామీణ సర్వే ( పి ఎం ఏ వై) యాప్ లో విధిగా నమోదు చేసుకోవాలన్నారు. లబ్ధిదారులు సమీప గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మండల హౌసింగ్ డిపార్ట్మెంట్ కార్యాలయం సంప్రదించి నమోదుచేసుకోవాలన్నారు. ఆన్లైన్లో నమోదు చేసుకున్న వారికి ప్రభుత్వం త్వరలో నూతన ఇల్లు మంజూరు చేస్తుందన్నారు.

# జనావాసాల మధ్య పెట్రోల్ బంకు నిర్మాణం



**- పాడా పీడికి ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ**

**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా జనావాసాల మధ్య పెట్రోల్ బంకు నిర్మాణానికి ఏ విధంగా అనుమతి ఇస్తారని సిపిఐ నాయకులు శాఖ రామకృష్ణ ప్రశ్నించారు. సోమవారం పిఠాపురం పాడా కార్యాలయంలో జరిగిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సాకా రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఒక అతిపెద్ద వస్త్ర దుకాణం, ఒక పెద్ద చర్చ్, చుట్టూ జనావాసాలు, నిత్యం వాహనదారులతో ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్రధాన రహదారి ఉన్నాయని, అటువంటి ప్రదేశంలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి అనుమతులు లభించడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. స్థానిక మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, ఫైర్ అధికారులకు 15రోజులు క్రితం ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టలేదని, కనీసం సమాధానం చెప్పలేదని మండిపడ్డారు. జనవాసాల మధ్య పెట్రోల్ బంకుతో ప్రమాదం పొంచి ఉందని తెలిసినా సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. సామాన్యులను రకరకాల అనుమతుల పేరిట ఇబ్బందులు పెట్టే అధికారులు జనవాసాల మధ్య పెట్రోల్ బంకు నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే జనావాసాల మధ్య పెట్రోల్ బంకు నిర్మాణాన్ని సీపీఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, తక్షణమే నిర్మాణం నిలిపి వేయాలని, లేనిపక్షంలో ప్రజలు ప్రజా సంఘాల నాయకులతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బళ్లా సురేష్ మత్తా సత్యనారాయణ, కందవల్లి సుబ్బారావు, ఎమ్. సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు పెద్దాపురం నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంచార్జి దవులూరి దొరబాబు ఆదేశాల మేరకు కోటి సంతకాల సేకరణ మరియు వార్డు కమిటీల నియామకం పై సామర్లకోట పట్టణం 22,23 వార్డుల లో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రతీ ఇంటికి వెళ్ళి సంతకాలు సేకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు పాగా సురేష్ కుమార్ , వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్ ,పట్టణ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మరియు పెద్దాపురం నియోజకవర్గ మున్సిపల్ వింగ్ ప్రెసిడెంట్ ఇరుసుమల్ల సాయి కౌన్సిలర్ సేపేనీ సురేష్ మరియు నాయకులు రెడ్డి వాసు కానేటి బుల్లి అప్పారావు లింగం శివ , మాగాపు గోపి కొంగు నరేష్ వంగలపూడి శ్రీను కార్యకర్తలు పాల్గొన్నారు.

# తూర్పుగోదావరిలో 18 మంది డిప్యూటీ ఎంపీడీవోలు నియామకం

**-పెరవలి డిప్యూటీ ఎంపీడీవోగా కొవ్వూరి శ్రీనివాస్ రెడ్డి**

**పెరవలి, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో 18 మంది డిప్యూటీ ఎంపీడీవోలను నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉత్తర్వులు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖలో తీసుకొస్తున్న సంస్కరణలో భాగంగా సచివాలయ పరిపాలనకు సంబంధించి కొత్తగా డిప్యూటీ ఎంపీడీవో (జిఎస్‌డబ్ల్యూఎస్)లను నియమించారు. గ్రామపంచాయతీలో ఎలాంటి కేసులు లేని సీనియర్ గ్రేడ్-1 కార్యదర్శులను, మండల పరిషత్ లో పనిచేసే సీనియర్ అసిస్టెంట్ లకు పదోన్నతి ఇచ్చి డిప్యూటీ ఎంపిడివొలుగా అవకాశం ఇచ్చారు. ఈ 18 మందిలో 12 మంది ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లాలో ప్రస్తుతం పనిచేస్తున్న వారు కాగా మరో ఆరుగురు పశ్చిమగోదావరి జిల్లాకుచెందినవారు. జోన్ 2 పరిధిలో ఉన్న ఈ పద్దెనిమిది మందిని తూర్పుగోదావరి జిల్లాకు కేటాయిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో వారికి జిల్లా కలెక్టర్ మండలాలలో నియమిస్తూ ఉత్తర్వు లు జారీ చేశారు. మండల వారీగా డిప్యూటీ ఎంపీడీవోలు వీరే గోపాలపురం ఆర్ వి సత్యనారాయణ, రంగంపేట ఎం శ్రీనివాస్, నిడదవోలు టి.గోపాలకృష్ణ, తాళ్లపూడి కేవస్‌వివి వీరన్న, నల్లజర్ల -కెవివి రాంబాబు,కడియయి- ఎస్ శ్యాంప్రసాద్, కొవ్వూరు ఎం ముత్యం,గోకవరం.. వి శ్రీరామ్మూర్తి,రాజనగరం..సిహెచ్ దేవదాసు, అనపర్తి.. సిహెచ్ శ్రీ శాస్త్రి, సీతానగరం మల్లిడి వెంకటరెడ్డి, బిక్కవోలు వై.మునేశ్వరరావు, కోరుకొండ.. గుణ్ణం ప్రసాదరావు, దేవరపల్లి..కాయల వి. సత్యనారాయణ, రాజమహేంద్రవరం రూరల్.. దాసరి సూర్యనారాయణ, చాగల్లు... పుల్లేటికుర్తి అచ్యుత రామకృష్ణ, పెరవలి కొవ్వూరి శ్రీనివాస్ రెడ్డి, ఉండ్రాజవరం తాళ్లూరి శేషు నియామకం జరిగింది.

## తాత్కాలిక షాపుల లైసెన్సు హక్కుల కొరకు వేలం పాట



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** భీమేశ్వర దేవస్థానమునకు చెందిన దేవస్థానము ఆవరణలో గల తాత్కాలిక షాపుల లైసెన్సు హక్కుల కొరకు మరియు శ్రీస్వామివారి నిత్య అన్నదానమునకు అవసరమైన బియ్యం, కిరాణా, కూరగాయము, పాలు పెరుగు, బఫ్ఫెప్లేట్లు 1 సం. రం కాలమునకు సరఫరా చేయుటకు గాను సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలములను సోమవారం నిర్వహించబడినది దేవదాయశాఖ అధికారులు మరియు దేవస్థానం ఛైర్మెన్ కంటే జగదీష్ మోహనరావు (బాబు) మరియు ధర్మకర్తల మండలి సభ్యులు సమక్షములో నిర్వహించబడినది.ఈ కార్యక్రమంలో ఆలయం కార్య నిర్వహణధికారి బళ్ళ నీల కంఠ, సూపరింటెండెంట్ ఈశ్వర రావు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చీమలకొండ ప్రసాద్,తాతపూడి వంశీ, తదితర సభ్యులు పాల్గొన్నారు.